



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 90 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 23 డిసెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




### మద్యం విధానాన్ని వ్యాపారంలా కాకుండా

# ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన
- ప్రతీ మద్యం బాటిల్ పైనా ప్రత్యేక గుర్తింపు నెంబర్
- బెల్టు షాపుల నియంత్రణకు హర్యానా మోడల్‌పై అధ్యయనం
- ఎక్సైజ్ శాఖపై సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపా రంలా చూడకుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారు లకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధానాలు ఉండకూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటా యింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా... లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు... తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని



అరికట్టడం, బెల్టు షాపుల నియం త్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిం దిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశిం చారు. సచివాలయంలో సోమవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహిబిషన్-ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు**

అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు... రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని...

మిగతా .. 2లో..

## పీకేతో ప్రియాంక భేటీ.. మతలబేంటి?



**విశ్వం వాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రాతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ (పీకే) భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఈ నెల 15న దిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన వీరి ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై ఉత్కంఠ

మిగతా .. 2లో..

### మారణహోమం ఆపడానికే దేశం వీడా..

## భయపడి కాదు : షేక్ హసీనా



**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న ఉద్రిక్తతలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. గతేడాది దేశంలో జరిగిన మారణ హోమాన్ని ఆపడానికే తాను దేశం వీడి భారత్‌కు వచ్చానని.. భయ పడి కాదని అన్నారు. అయినప్పటికీ ఆ దేశంలో ఉద్రిక్తతలు చల్లారట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూనస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో హింస పెరిగిపోయిందని.. ప్రభుత్వం బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. అక్కడ చట్టాలు ఏవీ

మిగతా .. 2లో..

## పల్నాడు జిల్లాలో ఘోరం..

### అన్నదమ్ముల దారుణహత్య



**దుర్గి, విశ్వం వాయిస్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అన్నదమ్ములను గుర్తుతెలి యని వ్యక్తులు నరికి చంపారు. దుర్గి మండలం అడిగొప్పలలో ఈ ఘటన జరిగింది. తమ్ముడు కొత్తా హనుమంతు, అన్న కొత్తా శ్రీరాంమూర్తిని ఆదివారం అర్ధరాత్రి వేటకొడవళ్లతో హతమార్చారు. హనుమంతును గ్రామం మధ్యలో.. శ్రీరాంమూర్తిని అమ్మవారి గుడి సమీపంలో అత్యంత కిరాతకంగా చంపేశారు. మ ృతులిద్దరినీ తెదేపా సానుభూతిపరులుగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

**నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టొద్దు : మంత్రి గొట్టిపాటి**

ఈ జంట హత్యలపై పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పందించారు. జిల్లా ఎస్పీతో ఆయన మాట్లాడారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని ఆదేశించారు. ఈ తరహా ఘటనలు పునరావ ృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

### చెత్త కుప్పలో

## పిల్లాడికి దొరికిన 'బొమ్మ'..

### అది చూసి అధికారులు షాక్..




**విశ్వం వాయిస్ న్యూస్ :** చెత్తకుప్పలో దొరికిన కొత్తతరహా బొమ్మ తీసుకొని ఓ పిల్లాడు సరదాగా ఆడుకుంటున్నాడు. కానీ ఆ వస్తువును చూసి పోలీసులు షాక్ అయ్యారు. అది కూడా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) కార్యాలయం పక్కన దొరికిందని తెలిసి అప్రమత్తమయ్యారు. ఆ దగ్గర్లోనే పోలీసు విభాగానికి చెందిన సెక్యూరిటీ ఆఫీస్ కూడా ఉంది. జమ్మూకశ్మీర్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన కలకలం సృష్టిస్తోంది. ఇంతకీ ఏం జరిగిందంటే..? జమ్మూలోని సిద్రా

మిగతా .. 2లో..

### బీఆర్ఎస్‌కు కండలు కరిగిపోయి

## తోలు మాత్రమే మిగిలింది : మంత్రి జూపల్లి




**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుతున్నారని.. ఆ పార్టీకి కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలిఉందని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ బలహీనపడిందని.. పార్టీ ప్రతిష్ట కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని చెప్పారు. గాంధీభవన్‌లో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరితో కలిసి జూపల్లి మీడియాతో మాట్లాడారు. "పాలమూరు ప్రాజెక్టు సమస్య గురించి కాదు.. పార్టీ ప్రతిష'ను కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ బయటకు వచ్చారు. ఆ ప్రాజెక్టు వద్ద కుర్చీ వేసుకుని పూర్తిచేస్తానని గతంలో ఆయన చెప్పారు. పదేళ్లు పాలించి.. రూ.8 లక్షల కోట్ల అప్పు చేసినా ఒక్క ఎకరాకూ నీళ్లివ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో ప్రధాన కాలువలు కూడా పూర్తిచేయలేదు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమన్నారు. నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండా ఆ పని చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తికావాలంటే మరో రూ.40-రూ.50వేల కోట్లు కావాలి. పర్యావరణ అనుమతులు తీసుకుంటే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుంది. సాగుకు కాదు.. తాగునీటి కోసమని సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పనులు మొదలుపెట్టవచ్చని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇరు రాష్ట్రాలకు కలిపి 811 టీఎంసీలు అని విభజన చట్టంలో ఉంది. నదీ పరివాహక ప్రాంతం ఉన్నంత మేరకు నీటి కేటాయింపులు జరగాలి. రాష్ట్రానికి 299 టీఎంసీలు చాలు.. 512 టీఎంసీలు ఏపీ వాడుకోవాలని పదేళ్ల

మిగతా .. 2లో..

### ఆ సినిమాలకు మరింత సహకారం..

## ఉగాది నాటికి నంది అవార్డులు

**3 రోజుల పాటు సాగే ఈ వేడుకలో తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు జరుగుతాయని మంత్రి కందుల దుర్గేష్**




**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నా మని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు సీఎం చంద్రబాబు కూడా సుము ఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో

మిగతా .. 2లో..

### క్వాంటం వ్యాలీలో

## భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

- క్వాంటం వ్యాలీ లో 2 భవనాల నిర్మాణానికి రూ. 103.96 కోట్లు
- ఐఏఎస్ ల భవనాల ఇంటీరియర్ పనులకు రూ. రూ. 109కోట్లు
- సీఆర్డీఏ పాలనా వ్యయానికి రూ. 100 కోట్లు
- రాజధానిని వరద ముంపు తప్పించడానికి చర్యలు
- జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు రూ. 1,358 కోట్లు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ. 103.96 కోట్లు కేటాయింపునకు ఆమోదం తెలిపిందని రాష్ట్ర మున్సి పల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి నారాయణ ఏపీ సచివాలయంలోని ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా

మిగతా .. 2లో..



(మొదటిపేజీ తరువాయి)

# ఆరోగ్యకరమైన వృద్ధి సాధించాలి

ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికారులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్ల మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు**

మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో... బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు. లిన్‌తో ప్రస్తుతం అనుసరిస్తున్న హీల్ (%ఎశీశ్రీశీస్త్రతీఖఎ జుఞఎఱంవ ాూఎష్ట్రవంఱజవ ఘఖఎవశ్రీం%) లోపాలను సరిచేయొచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే, జియో-ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పూర్తి పారదర్శకత వస్తుందని... ట్రాకింగ్, షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు.

**బెల్టుషాపులపై కఠిన చర్యలు**

అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హర్యానాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా... మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

# పీకేతో ప్రియాంక భేటీ.. మతలబేంటి?

నెలకొంది. బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం ప్రస్తుతం మొదలైంది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అస్సాం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు కూడా వెలువడుతున్నాయి.

**భేటీపై ప్రియాంక ఏమన్నారంటే..**

ప్రశాంత్ కిశోర్‌తో భేటీపై ప్రియాంకాగాంధీని ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల వేళ మీడియా ప్రశ్నించింది. 'ఇది కూడా ఒక ప్రశ్నేనా?' అంటూ ఆమె సమాధానాన్ని దాటవేశారు. "కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభా కార్యకలాపాలకు పదేపదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది? ఈ విషయాలపై మీరు ఎందుకు ప్రశ్నలు అడగరు?" అని ప్రియాంక ఎదురు ప్రశ్నించారు.

**ప్రియాంక నాయకత్వంపై పీకేకు గురి!**

ప్రియాంకాగాంధీ రాజకీయంగా ప్రతిభావంతురాలు అని ప్రశాంత్ కిశోర్ గతంలో చాలాసార్లు కొనియాడారు. రాహుల్‌గాంధీతో పోలిస్తే ఆమెతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్, ప్రియాంక ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు.

**భేటీ ఎందుకంటే..!**

ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా ఆయన సన్నిహితుడే. కేరళ, అస్సాం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా పీకేకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే వాదన మొదలైంది. ఈ నేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియాంకాగాంధీతో ఆయన భేటీ అయి ఉండొచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.

పీకే సంకల్పం అదే..: జన్ సురాజ్

ప్రియాంకాగాంధీతో పీకే భేటీపై జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. భాజపాకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని మనోజ్ చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో కమలదళానికి బిహార్ తరహా గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని పేర్కొన్నారు.

# ఉగాది నాటికి నంది అవార్డులు

ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. "ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది. కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఏ రకమైన ఆలోచన చేయాలి? వాళ్ల ఇబ్బందులను తొలగించాలన్న దానిపై ఇందులో మాట్లాడతాం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ వర్గాలేవీ పాల్గొనడం లేదు. వారితో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రభుత్వం తీసుకున్న నిర?యాలను వారికి వివరిస్తాం". "బడ్జెట్‌ను బట్టి సినిమాకు సహకారం అందించాలని ఒక ఆలోచన ఉంది. అలాగే ఏపీలో షూటింగ్ చేసిన సినిమాలకు ఇంకొంత సపోర్ట్ చేయాలి. థియేటర్ల నుంచి ఆదాయం తగ్గుతోంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న విధి విధానాల ప్రకారం అత్యధిక బడ్జెట్ సినిమాలకు సహకారం అందిస్తున్నాం. ఇక్కడ రెండు వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నటీనటుల పారితోషికం కాకుండా సినిమా బడ్జెట్ ఎక్కువగా ఉంటే ఆ సినిమాకు సహకారం ఇవ్వాలని ఒక వాదన నడుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికంతో కలిపితే సినిమా బడ్జెట్ అవుతుందన్న మరో వాదన కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యే మార్గంగా ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. ఏపీలో ఎక్కువగా షూటింగ్ సినిమాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం" అని మంత్రి వివరించారు.

# భవనాల నిర్మాణానికి నిధుల కేటాయింపు

మంత్రి నారాయణ మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ ఎక్విప్ మెంట్ అమరావతికి చేరుకోనున్న దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన రెండు భవనాలను 43వేల చదరపు అడుగుల్లో నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. భవనాల నిర్మాణానికి టెండర్ పిలిచి ఎల్1 కూడా చేయడం జరిగిందన్నారు. సీఆర్డీఏ అథారిటీ భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభిస్తారని మంత్రి వివరించారు. అలాగే అఖిలభారత సర్వీసు అధికారుల నివాసాల ఇంటీరియర్ పనుల కోసం రూ. 109 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. నాబార్డ్ మంజూరు చేసిన రూ. 7500 కోట్లలో రూ. 1502 కోట్లు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. వాటిలో రూ.100 కోట్లు ఏపీసీఆర్డీఏ, అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర?యం ప్రకారం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఇందు నిమిత్తం 23.127 ఎకరాలు శాఖమూరు గ్రామ పరిధిలో కేటాయించడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి 60 సంవత్సరాలు ఒక రూపాయి లీజు తో ఇవ్వడం జరిగిందన్నారు. యూనివర్సిటీ నిర్మాణానికి ఆయుష్ సంస్థ రూ. 750 కోట్లకు పైగా వ్యయం చేయనుందన్నారు. సదరన్ గ్లోబల్ హోటళ్ల వారికి గతంలో కేటాయించిన 2 ఎకరాలు, ఓం సాయి అసోసియేషన్ కు కూడా 4 ఎకరాలు కేటాయింపులు జరిగినా అక్కడ భూ సమస్యలు తలెత్తడంతో వారికి ఇతర ప్రాంతంలో భూమి కేటాయింపులు చేయాలన్న నిర?యం తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అమరావతిని వరద ముంపు నుండి కాపాడటానికి నెదర్లాండ్స్ తో డిజైన్స్ రూపొందించడం జరిగిందని, కొండవీటివాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్స్ లతో పాటు 6 రిజర్వాయర్లను ఏర్పాటు చేయాలని నిర?యం జరిగిందన్నారు. ఇవి కాకుండా అధికంగా వచ్చే వరద ముప్పు నుండి రక్షణగా మరో 22,500 క్యూసెక్కు ల నీటిని బయటకు తరలించడానికి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గుంటూరు ఛానల్ ద్వారా 4వేల క్యూసెక్కులు, ఉండవల్లిలో మరో 8,400 క్యూసెక్కులు పంపింగ్ చేసేవిధంగా నిర?యం తీసుకున్నామన్నారు. అదనపు వరద నీరు తరలించడానికి రూ. 443.76 కోట్లు అవుతుందని తెలిపారు. దీంతో క్లౌడ్ బరస్ట్ లాంటివి వచ్చినా నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జోన్ 8లోని ఎల్పీఎస్ పనులకు రూ. 1,358 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు. ఇక జరీబు, నాన్ జరీబు భూముల పై రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించడానికి రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న నిర?యం తీసుకోవడం జరిగిందన్నారు. జరీబు భూముల భూములపై గతంలో మండలం, కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీలు 18 ఎకరాలు తప్ప మిగిలిన భూములు నాన్ జరీబు అని తేల్చారని వివరించారు. అయితే రైతు సోదరుల విజ్ఞప్తి మేరకు వివిధ డిపార్ట్ మెంట్ ల అధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని వేయడం జరుగుతుందన్నారు. 2014 డిసెంబర్8న తీసిన శాటిలైట్ చిత్రాలను ఆధారంగా జరీబు భూములను నిర్ణయం ఉంటందని మంత్రి నారాయణ తెలిపారు.

చెత్త కుప్పలో

# పిల్లాడికి దొరికిన 'బొమ్మ'..

ప్రాంతంలో జాతీయ దర్యాప్తు సంస్థ కార్యాలయం పక్కన చెత్త కుప్పలో అసాల్ట్, స్నైపర్ రైఫిళ్లలో వాడే టెలిస్కోప్ ఒక పిల్లాడికి దొరికింది. అది ఒక బొమ్మగా భావించి అతడు ఆడుకుంటున్నాడు. అయితే ఆ విషయం పోలీసుల దృష్టికి చేరడంతో.. ఆ అనుమానాస్పద వస్తువును స్వాధీనం చేసుకున్నారు. అది చైనాలో తయారైందని గుర్తించడంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోలీసులు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. అలాగే జమ్ము ప్రాంతంతో పాటు ప్రభుత్వ, సైనిక కార్యాలయాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రజలు ఎలాంటి భయాందోళనకు లోనుకావొద్దని సూచించారు. ఈ ఘటనకు సంబంధించి 24 ఏళ్ల వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై ఎన్ఐఏ ఛార్జిషీట్ దాఖలు చేసిన నేపథ్యంలోనే ఈ ఘటన వెలుగుచూసింది. ఈ సంస్థే ఇటీవల దిల్లీలో చోటుచేసుకున్న కారు బాంబు పేలుడుపై దర్యాప్తు చేస్తోంది.

# తోలు మాత్రమే మిగిలింది : మంత్రి జూపల్లి

వదిలేశారు" అని జూపల్లి విమర్శించారు.

**ఆ రెండు పార్టీలు కలిసి పనిచేశాయి**

పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, భాజపా కలిసి పనిచేశాయని జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా వారికి రాలేదని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు రెఫరెండం అని ఇటీవల కేటీఆర్ చెప్పారని గుర్తుచేశారు. ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఆరోపణలు తప్పు అని ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు.

# భయపడి కాదు : షేక్ హసీనా

అమల్లో లేవని.. దేశంలో పాలన సరిగ్గా లేకపోతే అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ పేరు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర్లలో 25 ఏళ్ల దీపూ చంద్రదాస్ అనే మైనారిటీ యువకుడిని ఆందోళనకారులు దారుణంగా కొట్టి చంపి, నిప్పంటించడంపై హసీనా ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మైనారిటీల భద్రతను కాపాడడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమయ్యిందని ఈ ఘటనతో స్పష్టమయ్యిందన్నారు. యూనస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని.. కానీ పైకి మాత్రం భారత్‌తో స్నేహం కోరుకుంటున్నట్లు బూటకపు మాటలు చెబుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటువంటి ఎన్ని తాత్కాలిక ప్రభుత్వాలు వచ్చినా భారత్-బంగ్లా మధ్య ఉన్న బంధాన్ని బలహీనపరచలేవన్నారు. యూనస్‌కు అండగా ఉన్న తీవ్రవాదులు దేశ ప్రజల మధ్య వైరాన్ని సృష్టిస్తున్నారని.. వారే తన కుటుంబాన్ని, తనను ప్రాణాల కోసం పారిపోయేలా చేశారని హసీనా ఆగ్రహం వ్యక్తంచేశారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వం దౌత్య కార్యకలాపాలను రక్షిస్తుందని.. వాటిని దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకుంటుందన్నారు. కానీ అందుకు భిన్నంగా యూనస్ ప్రభుత్వం గూండాలకు మద్దతిస్తూ.. వారిని దేశ భక్తులుగా అభివరి?స్తోందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ పాలనలో తీవ్రవాదులుగా గుర్తించి జైల్లో పెట్టినవారిని యూనస్ ప్రభుత్వం విడుదల చేసి, ప్రజా జీవితంలోకి అనుమతించిందని.. అందువల్లే బంగ్లాలో అల్లర్లు తీవ్రమవుతున్నాయన్నారు.

**హాదీపై కాల్పులు జరిపిన నిందితుడిపై లుక్‌అవుట్ నోటీసులు**

బంగ్లాదేశ్ యువనేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతోన్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. హాదీపై దాడి కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఫైసల్ కరీం మసూద్‌పై లుక్‌అవుట్ నోటీసులు జారీ చేసింది. అతడిపై ప్రయాణ నిషేధాన్ని విధిస్తున్నట్లు వెల్లడించింది. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లోనే ఉన్న మసూద్ అరెస్టు నుంచి తప్పించుకోవడానికి తరచూ స్థానాలను మారుస్తున్నాడని భద్రతా సంస్థలు పేర్కొన్నాయి. అతడి కదలికలను తెలుసుకోవడానికి బహుళ దర్యాప్తు బృందాలను మోహరించినట్లు తెలిపాయి.

# ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే విలువలను అందించిన ఏసు సందేశమే స్ఫూర్తి..

**క్రైస్తవుల భద్రతకు, గౌరవానికి భంగం కలుగనివ్వం - 24వ తేదీ సాయంత్రం లోపు పాస్టర్లకు రూ.51 కోట్ల గౌరవ వేతనం**

**గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం జరిగింది - విజయవాడలో ప్రభుత్వం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్రిస్మస్ కేట్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి. పశువుల పాకలో పుట్టి...గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్ధాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ప్రభువు తాగ్యాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబుతోందని ముఖ్యమంత్రి అన్నారు.

**ఒక్కో ఇటుకా పేరుస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం**

గత ఐదేళ్లలో అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు





కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాము. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాము. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం. క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, దీపం, ఉచిత బస్సు పథకం, పోస్ట్-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహాయం,పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇలా అన్ని విధాలా క్రిస్టియన్ మైనారిటీలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి,44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు...మొత్తం రూ.30 కోట్లు విడుదల చేశాం. డిసెంబర్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు రూ.51 కోట్ల సాయాన్ని ఈ నెల 24వ తేదీ లోగా వారి ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**క్రైస్తవులకు ఆర్థిక చేయూత**

క్రైస్తవుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉపాధి, ఆర్థిక సాధికారత విషయంలో అండగా ఉంటాం. భద్రతకు, గౌరవానికి భంగం కలగనివ్వం . వారి కోసం ఉపాధి పథకాలను పునః ప్రారంభించాం. 2025%-%26లో రూ.20 కోట్లు కేటాయించి,2,000 మంది లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. సీఈడీఎం ఆధునీకరణకు రూ.5 కోట్లు కేటాయించాం, రూ.6 కోట్ల పెండింగ్ బకాయిలను కూడా క్లియర్ చేస్తున్నాం. గ్రూప్-1, గ్రూప్-2, డీఎస్సీ, టెట్, నీట్, యూపీఎస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందిస్తున్నాం. మెగా డీఎస్సీ నిర్వహించాం. కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ లో 26 కేంద్రాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 6,000 మందికి శిక్షణ ఇస్తే 500 మందికి పైగా ఎంపికయ్యారు. భవిష్యత్ లో మరింత మంది శిక్షణ అందిస్తాం. అలాగే 2014 నుంచి 2018 మధ్య 977 చర్చిలకు రూ.70 కోట్లు మంజూరు చేశాం. వీటిలో 377 చర్చ్ ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. మన హయాంలో గుంటూరులో క్రిస్టియన్ భవన నిర్మాణం కోసం రూ.10 కోట్లు ఖర్చు చేశాం. మరిన్ని నిధులు విడుదల చేసి ఈ ఏడాది క్రిస్టియన్ భవనాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. జెరూసలేం యాత్రకు వెళ్లే క్రైస్తవ సోదర సోదరీమణులకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. వార్షిక ఆదాయంరూ. 3 లక్షల లోపు ఉన్న వారికి రూ. 60,000,రూ. 3 లక్షలకు పైగా ఉన్న వారికి రూ. 30,000 ఇస్తున్నాం. దీని కోసం ఈ ఏడాది రూ.1.50 కోట్లు కేటాయించామని ముఖ్యమంత్రి తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు**

సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజ్ లు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి. లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో సృజనాత్మకతను ఉత్తీర్ణ పరుస్తుంది : కలెక్టర్ మహేష్



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన, సృజనాత్మకత, నవీనతను పెంపొందించడంలో జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, విద్యార్థులు సైంటిఫిక్‌గా ఆలోచించి రూపొందించిన ప్రాజెక్టులు భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. పర్యావరణం, వ్యవసాయం, ఇంధన వనరులు తదితర అంశాలపై నిర్వహించిన ఈ ప్రదర్శన విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. అత్యుత్తమ ప్రదర్శనలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, ఎమ్మెల్సీ కే.సూర్య నారాయణరావు, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, డీఈవో పి.నాగేశ్వరరావు, ఏఎమ్ఓ కృష్ణ, కార్యదర్శి హనుమంతరావు, ఎపిసి జి.మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారులు సూర్య ప్రకాశ్, లక్ష్మణమూర్తి, డీసీఎంఎస్ చైర్మన్ పి.చంద్ర మౌళి, ప్రధానో పాధ్యాయులు మూర్తి, జిల్లా సైన్స్ అధికారి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హిందూధర్మ జనజీవన విధానం ప్రపంచ శాంతికి మార్గం

హిందూ ధర్మం విలువలను భావి తరాలకు అందించాలి - జిల్లా భా.జ.పా. పూర్వ అధ్యక్షులు రామ్ కుమార్
మారుమూల సిద్దివారి పాలెంలో హిందూ సమ్మేళనం - ఆంధ్రాశబరిమల ఆధ్యాత్మిక కేంద్రం వేదిక



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** హిందూధర్మ జనజీవన విధానం ప్రపంచ శాంతికి మార్గం. నేటి యువతరం హిందూ ధర్మం విలువలను ఆచరించాలి. వాటిని భావి తరతరాలకు అందించాలని కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు రామ్ కుమార్ పిలుపును ఇచ్చారు. హిందూ ధర్మ పరిరక్షణ ఆవశ్యకత, ముఖ్యంగా భావి తరతరాలకు అందించే గురుతర బాధ్యత నేటి యువతరంపైనే ఎంతైనా ఎక్కువగా ఉంది. యువతరం అంతా ఏకమై ఈ లక్ష్యాన్ని సాధించడానికి నిరంతరం కృషి చేయాలని రామ్ కుమార్ వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెద మల్లాపురం పంచాయతీ శివారు సిద్దివారి పాలెం గిరిజన కుగ్రామంలో హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ఘనంగా నిర్వహించారు. సభలో అయ్యప్ప విగ్రహం, చిత్ర పటాలకు ఆంధ్రా శబరిమలై దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త భూపతి కుసుమంచి శ్రీసత్య శ్రీనివాసరావు ద్వయం సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలనం చేసి, ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో 1925లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్)ను స్థాపించి, ఈ ఏడాదితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ హిందూ సమ్మేళనం బహిరంగ సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, ముఖ్య ప్రసంగీకులుగా చిలుకూరి రామ్ కుమార్ హాజరై ప్రసంగించారు. హిందూ ధర్మం ఒక జీవన విధానం. ఈ ధర్మంలో అనేక మంది దేవుళ్ళ ఆరాధనకు, ఆచరణకు పూజా విధానాలు ఉన్నప్పటికీ సంస్కృతి, సంప్రదాయం అంతా ఒక్కటే. హిందూ ధర్మానికి అన్ని మతాలూ సమానం. ఈ ధర్మంలో లౌకిక విధానం, స్వేచ్ఛ, సమానత, స్వతంత్రత ఉంది. ఇది మత మార్పిడిని ప్రోత్సాహించదు. బలవంతపు మత మార్పిడిలను సహించదు. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ వంటి దేశాల్లో హిందువులను అంతమొందిస్తూ మా దేశపు మతాలే గొప్పని ప్రపంచ దేశాలకు చాటి చెప్పే తప్పుడు సంకేతాలను ఇస్తున్నాయి. సాటి మనుష్యులపై విచక్షణ కోల్పోయిన ఈ ధోరణి ప్రపంచానికి అత్యంత ప్రమాదకరం. రాబోయే భవిష్య తరాలకు కూడా ఒక కార్యాచరణను రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ రూపొందించు కున్నది. ఈ ధరణిపై హిందువులు ఉన్నంత కాలం ఆర్.ఎస్.ఎస్. ఉంటుంది. ఈ సంస్థ ఉన్నంత కాలం హిందువులు అందరికీ రక్షణ ఉంటుంది. ఇటువంటి మంచి సంస్థలో మనదరం భాగస్వామ్యమై పనిచేయడం మనందరి అదృష్టం అంటూ ఆర్.ఎస్.ఎస్.పై చిలుకూరి తన విశ్వాసాన్ని ప్రకటించారు. ఇంకా కాకినాడ జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్వ అధ్యక్షులు రామ్ కుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... జీవ పరిణామ క్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ జీవన ఆధారం కోసం చేపట్టిన వివిధ వృత్తులు ఆధారంగా కుల వ్యవస్థ ఏర్పడి స్థిరపడిపోయిందని వివరిస్తూ హిందూ భక్త జనానికి హిందూ మత ధర్మం, విశిష్టత, హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ, ధర్మ రక్షణ, కార్యాచరణ ప్రాముఖ్యతపై ప్రభావవంతంగా ప్రసంగించారు. ఒక రాజకీయ పార్టీ నేత ఓ ఆధ్యాత్మిక గురువుగా పలు అంశాలపై ప్రభోదించడంతో కార్యక్రమం విజయవంతమైంది. సర్పంచ్ పసగడుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు బచ్చల గంగ, గిరిజన నాయకుడు లోతా సుబ్బారావు, పలువురు పెద్దలు, పెద్ద సంఖ్యలో హిందూ భక్తులు పాల్గొన్నారు.

### ఆంధ్రా, తెలంగాణా ప్రజల మధ్య

## కవిత, పృథ్వీరాజ్‌లు కుట్రలకు ఆజ్యం

తెలంగాణా ప్రజలు అంటే ఆంధ్రులకు మక్కువ - పృధ్వి లాంటి ఉన్మాదుల తెలుగు రాష్ట్రాల నుంచి తరిమికొట్టాలి : మేడా శ్రీనివాస్ ఆరోపణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణాను కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటిస్తే ఆ రాష్ట్రం తెలంగాణాలో అంతర్భాగం కాకుండా పోతుందా ! అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ సందేహం వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ తెలంగాణాలో కొంతమంది కేసీఆర్ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని ఆ రాష్ట్రంను కల్లోలిత ప్రాంతంగా మార్చే కుట్రలు చేస్తున్నారు.రాష్ట్ర విభజన తెలంగాణా ప్రజల ఆకాంక్ష . ఎందరో తెలంగాణా బిడ్డల ఆత్మ బలిధానలతో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంకు నేడు కావలిసింది అభివృద్ధి , ఉద్యోగ , ఉపాధి మార్గలని గ్రహించాలి . తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది విద్యార్థుల ఉద్యమ పోరు బాట , కవులు , కళాకారుల ఉత్సాహం, అమర వీరుల త్యాగాలు అంతేగాని కేసీఆర్ విద్రోహ చర్యలు కాదన్నారు . కేసీఆర్ బాటలో కుమార్తె కవిత , పృధ్వీరాజ్ వంటి కొంతమంది ఈ మధ్య కాలంలో సామాజిక విద్వాశాలకు ఊతం ఇస్తు సొంత ప్రయోజనాల కోసం తెలంగాణా ఉద్యమ పదంను అడ్డుపెట్టుంటున్నారు . కవులకు , కళాకారులకు పుట్టినిల్లు అయిన తెలంగాణా నేలపై సంగీత విధ్వంసకులు, ప్రముఖ గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహ ప్రతిష్టను అడ్డుకుంటాం అంటు మతి చెలించిన ప్రకటనలతో పవిత్ర తెలంగాణా అస్తిత్వాన్ని నిర్వీర్యం చేస్తు ఆ రాష్ట్ర ప్రతిష్టను మంటగాలిపే కుట్రలకు ఆజ్యం పోస్తున్నారు .తెలంగాణా ప్రభుత్వం కవిత, పృధ్వీరాజ్ మాటలను అస్సలు పట్టించుకోకుండా బాల సుబ్రహ్మణ్యం విగ్రహ ప్రతిష్టను దిగ్విజయంగా జరిపించారు. ఒక మాజీ ఉప రాష్ట్రపతి, గవర్నర్ చేతులు మీదుగా ఆవిష్కరించిన విగ్రహ ప్రతిష్టను వివిధ సొంత వేదికల ద్వారా ఎప్పుడైనా కూల్చేస్తాం అనే విధంగా ఉన్మాద ఉపన్యాసాలు గుప్పిస్తున్న పృధ్వీరాజ్, కవిత తదితరులపై ఆ రాష్ట్ర పజలే గుర్రు మంటున్నారు. శాంతి భద్రతలను కాపాడే దిశగా తెలంగాణా సర్కార్ అలాంటి వారిపై చర్యలకు సిద్ధపడాలని ఆయన కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి 12 ఏళ్లు కావొస్తున్నా ఇంక కొంతమంది కేసీఆర్ వారసులు ప్రతి విషయాన్ని ప్రాంతీయ ఉన్మాద తత్వంతో ఆంద్రోళ్ళు విగ్రహాలు పెట్టకూడదు . ఆంద్రోళ్ల ఎదుగుదలను సహించం అంటు ఆ కిరాయి ఉన్మాదుల చర్యలు ఉంటున్నాయి. వారి నేర భయాన్ని రాష్ట్ర సమస్యగా చూపించటానికి సిగ్గు అనిపించకపోవటం బాదాకారం . ఆంధ్ర - తెలంగాణా ప్రజల మధ్య విబేధాలు సృష్టించి గద్దె నెక్కిన కేసీఆర్ ను నేడు ప్రజలే బొందపెట్టారనే నిజాన్ని కవిత, పృధ్వీరాజ్ లు తెలుసుకోవాలన్నారు . రాష్ట్ర విభజన కేసీఆర్ బాగుపడటానికి మాత్రమే ఉపయోగపడింది . ఆంధ్ర - తెలంగాణా ప్రజల మధ్య ఐఖ్యతను సాధిస్తేనే తెలుగు రాష్ట్రాల ప్రజలు ఉన్నత స్థానాలకు చేరుకుంటారు. గొప్ప అభివృద్ధిని సాధించగలరని పృధ్వి లాంటి వారు తెలుసుకోవాలన్నారు. కిరాయి మాటలతో , ఉన్మాద చేష్టలతో ప్రతి సమస్యకు ఆంద్రోళ్ళు అని వివాదస్పంద వ్యాఖ్యలు చేస్తే తెలంగాణా పౌరులే వారికి బుద్ధి చెబుతారన్నారు. సోయ లేని మాటలతో దశబ్ద కాలం పైబడినా కేసీఆర్ మూలాలు పృధ్వీరాజ్ వంటి వారి రూపంలో పుట్టుకోస్తున్నాయంటే ముందు ముందు భవిష్యత్ కన్నా వివాదాల తోనే రెండు తెలుగు రాష్ట్రాల భవిష్యత్ అంతరించి పోతుందన్నారు . తెలంగాణా ప్రజలు అంటే ఆంధ్రులకు ఎంతో మక్కువని, పృధ్వి వంటి కిరాయి ఉన్మాదుల కారణంగా ఇరు రాష్ట్రాల మధ్య రోజు రోజుకు వివాదాలు పెరుగుతున్నాయని, రాష్ట్ర విభజన అనంతరం అభివృద్ధిపై దృష్టి సారించకుండా ప్రాంతీయ ఉన్మాదన్నే ప్రోత్సహస్తే ప్రజలే గుణపాఠం చెప్పే పరిస్థితులు ఉత్పన్నమవుతయా న్నారు. బీహార్ మూలలతో కేసీఆర్ తెలంగాణా ప్రజలను మాయ చేసి ఆ రాష్ట్ర అస్తిత్వన్ని దోచుకున్నారు.

## బౌల్ అండ్ బైట్ బిర్యానీ పాయింట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ పదిమందికి ఉపాధి కల్పించే విధంగా శ్రీకృష్ణ క్లౌడ్ బౌల్ అండ్ బైట్ బిర్యానీ పాయింట్ ను కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామం సూర్య మ్యాక్స్ థియేటర్ ఎదురుగా ఏర్పాటు చేయడం జరిగిందని క్వాలిటీ ఫుడ్ తో ప్రతి ఒక్కరికి సరసమైన ధరలకు అందిస్తున్న రాజేష్, బాబి అండ్ టీంకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు ఎమ్మెల్యే పంతం నానాజీ తెలియజేశారు. ముందుగా రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. అనంతరం రాజా మాట్లాడుతూ క్వాలిటీ ఫుడ్ మా ప్రత్యేకత అని నేతి బిరియాని అలాగే మాస్ బిర్యాని 80 రూపాయల నుంచి క్వాలిటీతో అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం బిజెపి నాయకులు కంచుమర్తి అప్పాజీ మాట్లాడుతూ క్వాలిటీ ప్రత్యేకత తో నూతనంగా వాకలపూడి గ్రామంలో బౌల్ అండ్ బైట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అలాగే బిర్యానీ ,పలావ్ ,స్నాక్స్, క్యాటరింగ్ ,ఫాస్ట్ ఫుడ్ తోపాటు ఆర్డర్‌పై తయారుచేయడం జరుగుతుందని త్వరలో ఆన్లైన్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ కదలి ఈశ్వరి, కూటమి నాయకులు గేదెల చిన్నారావు, మాత లక్ష్మణ్, మంజునాథ్, కొల్లుబోయిన శ్రీను, జీని శ్రీనివాస్,గంటా ప్రసాద్, వై డి ప్రసాద్, కనితి శ్రీను, కనిగిరి సత్యనారాయణ, పోసిన రాము, శివాజీ, దాసరి శివ, పండు,కార్యదర్శి పాండు రంగారావు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## 25న మనుస్మృతి దహన దినోత్సవం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జనచైతన్య మండలి,దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 25న నగరపాలకసంస్థ ఆవరణ ప్రక్కన ఉన్న డాక్టర్ అంబేద్కర్ శిలా విగ్రహం వద్ద మనుస్మృతి దహన దినోత్సవాన్ని మానవ హక్కుల పరిరక్షణ దినంగా పాటించడం జరుగుతుందని జనచైతన్య మండలి వ్యవస్థాపకుడు పెయ్యల పావన్ ప్రసాద్ చెప్పారు. అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులవ్యవస్థను పెంపుచేసే ఆటవిక, అమానవీయ, దుర్మార్గ శిక్షాస్మృతే మనుస్మృతిఅని అది అసమానతలకు నిలయమని, అధర్మ శాస్త్రమని ధ్వజమెత్తారు. మనుస్మృతి ఆనాడు బహుజనుల హక్కులను హరించి వేసిందని అందుకనే డా. బి.ఆర్. అంబేద్కర్ 1927 డిసెంబర్ 25 తేదీన మహద్ చెరువు నీటి కోసం జరిగిన పోరాటంలో మనుస్మృతిని బహిరంగంగా తగలబెట్టారని చెబుతూ, ఆ చారిత్రత్మాక రోజును బహుజనులంతా మానవహక్కుల పరిరక్షణ దినంగా పాటిస్తారని తెలిపారు. మనువాదులు తిరిగి మనుస్మృతిని భారత రాజ్యాంగంగా తీసుకురావాలని తీవ్రంగా కృషి చేస్తున్నారని. ఆ చర్యల్ని ఖండిస్తూ మనుస్మృతిని ఆరోజు దగ్ధం చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోడానికి బహుజనుల బాధ్యతను గుర్తుచేస్తామని పెయ్యల పావన్ ప్రసాద్ అన్నారు. బహుజనులంతా, ప్రజాస్వామ్య వాదులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.విలేకరుల సమావేశంలో దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులు సిహెచ్. సుబ్బారావు, చిలుకోటి కూర్మయ్య, మద్రి బాబ్జీ, నయనాల కృష్ణారావు, అనుసూరి ఆదినారాయణ, కోన లాజరు, గంటి వెంకటరమణ, జీవన్ సురేష్ కుమార్, కొంకి రమేష్, బందిల దుర్గాప్రసాద్, వేమవరపు శోభన్ బాబు, యలమంచిలి ప్రకాష్ కుమార్, పొనుకు చిరంజీవి, కె. రామ్మోహన్, గుడిసె వనరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ మంజూరు



**చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామ రాజు జిల్లా పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ తనూజా రాణి ఈ ప్రాంతంలో అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయడానికి ఎంపీ స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం (ఎంపీలాడ్స్) కింద చింతూరులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)కి ఉదారంగా అంబులెన్స్‌ను విరాళంగా ఇచ్చారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, ప్రాంత నివాసితుల సమక్షంలో ఎమ్మెల్సీ అనంతబాబు ఈరోజు కొత్తగా అందించిన అంబులెన్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ, చింతూరు చుట్టుపక్కల మారుమూల, గిరిజన ప్రాంతాల నుండి వచ్చే రోగులకు సకాలంలో అత్యవసర సంరక్షణ, రవాణాను అందించడంలో అంబులెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని, తద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో విలువైన ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో నిరంతరం మద్దతు ఇచ్చినందుకు ఎంపీ డాక్టర్ తనూజా రాణికి, సేవను ప్రారంభించినందుకు ఎమ్మెల్సీ అనంతబాబుకు చింతూరు సిహెచ్‌సి సూపరింటెండెంట్ డా కోటిరెడ్డి, సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ కోటిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగారెడ్డి, జెడ్పీటీసీ మురళి, ఎంపీపీ అమల, కోట్ల కృష్ణ, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయంలో

## శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో కొలువై ఉన్న జగన్మోహిని కేశవ స్వామి వారి ఆలయంలో రేపు ఉదయం 10.00 గంటలకు స్వామి శ్రవణా నక్షత్ర మాస కళ్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి భాగవతుల వెంకటరమణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు తమ కోరికలను స్వామివారికి విన్నవించుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.మాస కళ్యాణంలో పాల్గొనదలచిన భక్తులు రూ.750/- టికెట్ రుసుమును నిర్దేశిత అకౌంట్ నెంబరు లేదా క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించి, తమ పేరు, గోత్రం తదితర వివరాలను 091 9911334733 నెంబరుకు వాట్సాప్ ద్వారా పంపి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. పూజను ఆన్‌లైన్ ద్వారా వీక్షించేందుకు లింక్‌ను కార్యక్రమానికి 5 నిమిషాల ముందుగా పంపించనున్నట్లు వెల్లడించారు. పూజ అనంతరం ప్రసాదాన్ని పోస్టు ద్వారా పంపించనున్నట్లు చెప్పారు. ఇంకా నమోదు చేసుకోని భక్తులు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకుని ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.



దేవదాయ ధర్మదాయశాఖ ☎ 08855-250477
శ్రీ జగన్మోహినీ కేశవ & గోపాల స్వామివార్ల దేవస్థానం
భక్తులకు మనవి
ది. 23-12-2025 మంగళవారం శ్రవణ నక్షత్రం రోజున
రూ. 750/-లు చెల్లించిన
భక్తుల గోత్రనామములతో శ్రీస్వామివారికి
మాస కళ్యాణం
జరుపబడును. కావున భక్తులు ఈ అవకాశమును వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము.

## మహాలక్ష్మి మన మధ్యన లేకపోవడం బాధాకరం : పులగం రామకృష్ణారెడ్డి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎవరు వచ్చినా ఆత్మీయతో పలకరించే ఆదర్శమూర్తి రుత్తుల మహాలక్ష్మి అన్నారు. కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామం లో ఇటీవల కాకినాడ రూరల్ మండలం టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రుత్తుల రవి మాతృమూర్తి మహాలక్ష్మి మృతి చెందడం జరిగింది. సోమవారం పేద కర్మ కార్యానికి ప్రముఖ లాయర్ పులగం రామకృష్ణారెడ్డి వచ్చి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాజీ టిడిపి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల తెలుగుదేశం మహిళా అధ్యక్షురాలు ఏటుకూరి నాగమణి మాట్లాడుతూ టిడిపి మండలఆర్గనైజేషన్ సెక్రటరీ రవి తల్లి అయిన మహాలక్ష్మి మన మధ్యన లేకపోవడం బాధాకరమని ఈరోజు పెద్దకర్మ కార్యక్రమానికి వచ్చి నివాళులర్పించిన ప్రముఖ లాయర్ రామకృష్ణారెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు అని వచ్చిన వారికి ధన్యవాదాలు. తెలిపారు.

## ఉమాకమండలేశ్వర సొసైటీ కార్పొరేట్ బ్యాంక్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ర్యాలీ గ్రామంలోని ఉమా కమండలేశ్వర సొసైటీ కార్పొరేట్ బ్యాంక్ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. బ్యాంక్ చైర్మన్ మేర్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పర్సన్ అడబాల దుర్గారావు, పసుపులేటి లావరాజు, బ్యాంక్ సీఈవో పిట్టా నాగేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే రావులపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట స్వామి, చేకూరు కృష్ణంరాజు, మద్దూరు రామకృష్ణ, నామాల ఏసు, బందెల శ్రీను, తొటార్పు బాలు, భాస్కర్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎడిటర్ వాయిస్

# యువ జంటలకు భారీ కానుక

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు యువ జంటలకు ఒక కానుక ఇస్తున్నారు. కొత్త ఏడాది నుంచి దానికి అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం చూస్తోంది అని వార్తలు వస్తున్నాయి. ఏపీలో చూస్తే జనాభా రాను రానూ గణనీయంగా తగ్గిపోతోంది. ఆ మాటకు చెప్పాలీ అంటే ఉత్తరాది కంటే దక్షిణాదిన జనాభా తరుగుదల అధికంగా ఉంది. డెబ్బై దశకంలో దేశవ్యాప్తంగా అమలు చేసిన కుటుంబ నియంత్రణను దక్షిణాదిన ఎక్కువగా పాటించారు. దాంతో జనాభా రేటు చూస్తే ఈ రోజున దారుణంగా పడిపోతోంది. ఉత్తరాదితో పోలిస్తే చాలా తేడా కనిపిస్తోంది. దాంతో నాలుగవ సారి సీఎం అయిన తరువాత చంద్రబాబు ప్రతీ సభలోనూ జనాభా పెరుగుదల గురించి ఎక్కువగా చెబుతూ వచ్చారు. పిల్లలను కనమని ఆయన ప్రచారం చేయడం కూడా అంతా గమనించి ఉంటారు.

నివేదికలు ఇలా :

ఇక జనాభా వృద్ధి రేటు ఏపీలో గణనీయంగా తగ్గుతోంది. దానికి సంబంధించిన నివేదికలు కూడా ఆందోళనకరంగా ఉన్నాయని అని అంటున్నారు. ఏపీలో తాజా లెక్కల ప్రకారం సంతానోత్పత్తి రేటు దారుణంగా తగ్గింది. 1.5 శాతంగా అది నమోదు అయింది. ఉత్తరాదిన 2.5 శాతం పైగా ఉంది. కొన్ని చోట్ల మూడు శాతం ఉంది, కానీ ఏపీలో అయితే ఇది మరీ తీసికట్టుగా ఉంది. దాంతో పాటుగా మరో కొత్త విషయం వెలుగు చూస్తోంది. సీనియర్ సిటిజన్లు ఎక్కువ అవుతున్నారు. దాంతో ఏపీ ప్రగతికి అవసరం అయిన పనిచేసే యువత రానున్న కాలంలో తగ్గిపోతారు అని లెక్కలు చెబుతున్నాయి. జాతీయ స్థాయిలో సగటు ని చూస్తే కనుక దేశంలో వృద్ధుల జనాభా 28.4 గా నమోదు అయితే ఏపీలో చూస్తే సగటున 32.5 శాతంగా ఉండడం ఆందోళన కలిగించే పరిణామం అని అంటున్నారు.

ఫోకస్ పెట్టిన బాబు : ఇటీవల అమరావతి సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఈ విషయం మీద కూడా చర్చ సాగింది అని అంటున్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఈ వివరాలను ప్రభుత్వం ముందు ఉంచింది. దీని మీద చర్చించిన మీదట ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక సంచలన నిర?యం దిశగా అడుగులు వేస్తున్నారు అని తెలుస్తోంది. అదేంటి అంటే ప్రతీ ఇంటిలో కచ్చితంగా ఇద్దరు పిల్లలు ఉండేలా చూడాలని. అలా ఇద్దరు పిల్లలను కనేలా యువ జంటలను ప్రోత్సహించాలని కూడా ప్రభుత్వం నిర?యం తీసుకుంది. ఈ విషయంలో రెండవ బిడ్డను కంటే కనుక వారికి ప్రభుత్వం కచ్చితంగా తగిన ప్రోత్సాహాలను అందిస్తుందని కూడా భారీ హామీ ఇస్తున్నారు.

భరోసాగా ఉంటే : ఈ రోజున రెండో బిడ్డ అంటే చాలా కుటుంబాలు ఆలోచిస్తున్నాయి. ఆర్థికంగా భారం అవుతుందని కూడా చెబుతున్నాయి. దాంతో ప్రభుత్వం తరపున వారికి తగిన చేయూతని ఇస్తే తప్పకుండా ఇద్దరు బిడ్డల వైపు మొగ్గు చూపిస్తారు అని అంటున్నారు. రెండవ బిడ్డను మీరు కనండి ప్రభుత్వం వారిని ఆదుకునేలా ప్రత్యేక కార్యక్రమాలు అందిస్తుందని చెప్పబోతున్నారు. ఇప్పటికే కొన్ని దేశాలలో ఈ విధానం ఉంది అని అంటున్నారు. ఫ్రాన్స్ హంగేరీ వంటి దేశాలలో జనాభాను అధికం చేయడానికి కొన్ని తరహా ప్రోత్సాహకాలను ఇస్తున్నారు. దానిని అధ్యయనం చేస్తూ ఏపీలో కూడా ఆ విధనాం ప్రవేశపెడతారని చెబుతున్నారు.

కొత్త ఏడాదితోనే : ఈ విషయం మీద ప్రస్తుతం అధ్యయనం చేస్తున్న ప్రభుత్వం కొత్త ఏడాది కీలక ప్రకటన చేస్తుందని అంటున్నారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా రానున్న కాలంలో జనాభా పెరుగుదలకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కూడా ఆలోచిస్తున్నారు. ఇంతకాలం జనాభా నియంత్రణ విషయంలో పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. దాని ఫలితాలు మరీ ఎక్కువ అయిపోయి ఇప్పుడు వేరే విధంగా పరిస్థితి మారింది. దాంతో జనాభా పెంచుకోవాల్సిన ఆవశ్యకత గురించి ఇక మీదట కూటమి ప్రభుత్వం ఫోకస్ పెడుతుందని అంటున్నారు. గతంలో కుటుంబ నియంత్రణ చేసుకుంటే వారికి ఇంటి స్థలాలు, అలాగే ఇతర పథకాలు అందించేవారు, అలాగే వారికి ప్రాధాన్యత కల్పించేవారు. ఇపుడు రెండవ బిడ్డను కంటే వారికి కూడా ఆ రకమైన ప్రోత్సహకాలు ఇవ్వాలని నిర?యం తీసుకోనున్నారు. మొత్తానికి ఏపీలో ప్రమాదంలో పడిన జనాభా తగ్గుదలకు చంద్రబాబు తగిన పరిష్కారాలు వెతికేందుకు సిద్ధమయ్యారు అంటున్నారు. ఈ క్రమంలో యువ జంటలకు భారీ కానుకలు ఉంటాయని కొత్త పథకాన్ని కొత్త ఏడాది ప్రకటించబోతున్నారు అని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# వామ్మో.. ఇదేం అభిమానం?

## పుట్టిన రోజున పొట్టేలు రక్తంతో జగన్ ఫోటోకు అభిషేకం



గుండెల్లో ఉన్న అభిమానాన్ని సందరాసీకి తగినట్లుగా ప్రదర్శించటం తప్పేం కాదు. తమకున్న ఇష్టాన్ని.. ఆరాధన భావాన్ని నలుగురికి చూపించాలని తపించటాన్ని కూడా తప్పుపట్టలేం. అయితే.. అందుకు కొన్ని హద్దులు ఉంటాయన్న విషయాన్ని కొందరు మర్చిపోతుంటారు. తాము అభిమానించే వారిని సైతం తమ తీరుతో ఇబ్బందుల్లో పడేస్తుంటారు. తాజాగా అలాంటి సీన్ చోటు చేసుకుంది. వైసీపీ అధినేత.. ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందరరేగా ఏపీ వ్యాప్తంగా వేడుకల్ని నిర్వహించారు. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లోనూ జగన్ మీద అభిమానాన్ని ప్రదర్శించారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. శ్రీసత్యసాయి జిల్లా కనగానపల్లి మండలం భానుకోటలో వైసీపీ నేతల నిర్వాకం మాత్రం అతి స్థాయిని దాటేసి.. మరీ ఇంతలా చేయాల్సిన అవసరం ఉందా? అన్నదిప్పుడు చర్చగా మారింది. వీరు ప్రదర్శించిన అభిమానం లెక్క తెలిస్తే మాత్రం కాస్తంత కంగారు పడాల్సిందే. ఎందుకంటే.. వారి తీరు అలా ఉంది మరి. తమ అభిమాన నేత పుట్టిన రోజును పురస్కరించుకొని.. వేట కొడవళ్లతో పొట్టేళ్ల తలలు నరికి.. వాటి రక్తంతో జగన్ ఫోటోతో పాటు.. వైసీపీ నేత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఫోటోకు అభిషేకం చేసిన వైనం విస్మయానికి గురి చేసింది. ఇదే తరహాలో రక్త వేడుకల్ని అనంతపురం జిల్లా విడపనకల్లులోనూ ప్రదర్శించారు. పుట్టినరోజు వేడుకల వేళ.. మరీ ఇంతలా జంతు రక్తాన్ని పారించాల్సిన అవసరం ఉందా? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఈ తరహా అభిమానం కొందరు కనెక్టు కావొచ్చు. కానీ.. ఎక్కువమంది మాత్రం ఇలాంటి విపరీతాల్ని అంగీకరించరన్నది మర్చిపోకూడదు. ఇదిలా ఉంటే..ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జగన్ పుట్టిన రోజు సందరరేగా నిర్వహించిన వేడుకలు శ్రుతి మించినట్లుగా విమర్శలు ఎదురయ్యాయి. దీనికి కారణం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయటం వరకు ఓకే. ఆసుపత్రిలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం.. జై జగన్ అంటూ కేకలు.. ఈలలు వేస్తూ చేసిన రచ్చతో ఆసుపత్రిలోని పలువురు రోగులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీంతో.. వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ స్వామిదాస్ తో పాటు మరో ఇరవై మంది వైసీపీ నేతలపై కేసులు నమోదు చేశారు. ఈ అంశంపై వైసీపీ వర్గాలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

### మహిళా వ్లాగర్ సమస్యను తీర్చి

# మనసు గెలుచుకున్న పవన్ కళ్యాణ్



సాధారణంగా ఇలాంటి చిన్న విషయాలను రాజకీయ నాయకులు పట్టించుకోరనే భావన ఉంటుంది. కానీ పవన్ కల్యాణ్ భిన్నంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన పరిపాలనా దక్షతతోనే కాకుండా.. సామాన్యుల సమస్యల పట్ల చూపే తక్షణ స్పందనతో మరోసారి వార్తల్లో నిలిచారు. పవిత్ర క్షేత్రం శ్రీశైలంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఉత్తరాది ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజ్హా సమస్యను పరిష్కరించి ఆమె ప్రశంసలు అందుకున్నారు.

అసలేం జరిగింది?

దేశవ్యాప్తంగా ఉన్న 12 జ్యోతిర్లింగాలను దర్శించుకునే యాత్రలో భాగంగా స్వాతి రోజ్హా గతంలో శ్రీశైలానికి వచ్చారు. అయితే ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళ కావడంతో ఆమెకు వసతి విషయంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయి. భద్రతా కారణాల ద ృష్ట్యా డార్మిటరీలో ఉండాలని పోలీసుల సూచించడం ఆమెకు కొంత అసౌకర్యాన్ని కలిగించింది. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదిక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లారు. పవన్ కళ్యాణ్ తక్షణ ఆదేశాలు సాధారణంగా ఇలాంటి చిన్న విషయాలను రాజకీయ నాయకులు పట్టించుకోరనే భావన ఉంటుంది. కానీ పవన్ కల్యాణ్ భిన్నంగా స్పందించారు. ఒంటరిగా వచ్చే మహిళా భక్తులు, మహిళా ట్రావెల్ వ్లాగర్లకు వసతి కల్పనలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమస్య పరిష్కరిస్తామని హామీ ఇస్తూనే ఆమెను మరోసారి శ్రీశైలానికి రావాలని స్వయంగా ఆహ్వానించారు. సాదర స్వాగతం.. సంత ృప్తికర దర్శనం పవన్ కళ్యాన్ పిలుపు మేరకు తాజాగా స్వాతి రోజ్హా తన కుటుంబ సభ్యుడితో కలిసి మళ్లీ శ్రీశైలాన్ని సందర్శించారు. ఈసారి దేవస్థానం అధికారులు ఆమెకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించారు. మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ.. 'ఒక చిన్న విన్నపానికి ఇంతవేగంగా స్పందించి.. మహిళల భద్రతకు పెద్దపీట వేసిన పవన్ కల్యాణ్‌కి కృతజ్ఞతలు' అని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సనాతన ధర్మం.. ఆచరణలో పవన్ పవన్ కళ్యాణ్ తరుచుగా చెప్పే 'సనాతన ధర్మం' అంటే కేవలం పూజలు చేయడం మాత్రమే కాదు.. మహిళలను గౌరవించడం, వారికి రక్షణ కల్పించడం అని ఈ ఘటన ద్వారా నిరూపితమైందని నెటిజన్లు కొనియాడుతున్నారు. కేవలం శ్రీశైలం ఘటన మాత్రమే కాకుండా.. డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ పర్యాటక ప్రాంతాల్లో భక్తుల సౌకర్యాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నారు. పవన్ ఇప్పటికే 'సనాతన ధర్మ రక్షణ బోర్డు' ఏర్పాటు దిశగా కూడా అడుగులు వేస్తున్నారు. దీని ద్వారా ఆలయాల నిర్వహణలో పారదర్శకత , భక్తుల సేవలలో మెరుగుదల మరియు ధార్మిక విలువల రక్షణ వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ఒక ట్రావెల్ వ్లాగర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం, ఇక్కడి పాలకుల స్పందన జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడం విశేషంగా చెప్పొచ్చు.

# థాంక్ యూ షర్మిలమ్మా... ఇంట్రెస్టింగ్ రిప్లై



రక్త బంధం ఎపుడూ గొప్పదే. నీటి కంటే చిక్కనైనది రక్తం అని అంటారు. ఏవో కారణాల వల్ల ఎవరైనా కాస్త దూరంగా జరిగినా విభేదాలు పాటించినా చివరికి రక్త బంధమే గెలుస్తుంది అని అంటారు. ఏపీలో చూస్తే అన్న జగన్ చెల్లెమ్మ షర్మిలమ్మ ఇద్దరూ కూడా ఎంతో అన్యోన్యంగా ఆప్యాయంగా ఉండేవారు. వైఎస్సార్ బిడ్డలుగా వారిని చూసి పెద్దాయన అభిమానులు కూడా ఎంతో పొంగిపోయేవారు. కానీ అనూహ్యంగా రాజకీయమో మరే కారణమో వారిని విడదీసింది. అయితే అనతికాలంలోనే అది సమసిపోయి ఇద్దరూ ఒక్కటి కావాలి అని అంతా ఆశించారు. ఈ మధ్యనే కడపకు చెందిన కీలక వైసీపీ నేత సతీష్ కుమార్ రెడ్డి కూడా జగన్ షర్మిల కలిసే రోజు దగ్గరలో ఉందని చెప్పుకొచ్చారు. అలా జరగాలనే అంతా కోరుకుంటున్న నేపథ్యం ఉంది.

జగన్ రిప్లైతో : అన్నయ్య పుట్టిన రోజున చెల్లెమ్మ షర్మిల ఆయనకు శుభాకాంక్షలు తెలియచేయడం అయితే విశేషంగానే అంతా చూశారు. నిజానికి ఇది సహజమైన విషయమే. కానీ ఇద్దరి మధ్య పెరిగిన దూరంతో అది విశేషం అయింది. తన అన్న బర్త్ డేకి చెల్లెలు విషేష్ చెబితే జగన్ కూడా దానికి అంతే అభిమానంతో రియాక్ట్ అయ్యారు. థాంక్ యూ షర్మిలమ్మా అంటూ ఆయన రీ ట్వీట్ చేశారు. దీంతో జగన్ బర్త్ డే వేళ ఇదే పెద్ద చర్చగా మారింది. ఎంతైనా అన్నా చెల్లెళ్ళు ఇద్దరి బంధం గొప్పది కదా అని అంతా అనుకునే విధంగా ఇది ఉంది అంటున్నారు.

బాబుతో సహా అందరికీ : ఇక జగన్ తన పుట్టిన రోజున శుభాకాంక్షలు చెప్పిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు తెలంగాణా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణా రాజకీయ నాయకుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇంకా అనేక మందికి కూడా రీ ట్వీట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ గ్రీట్ : మరో వైపు చూస్తే తెలంగాణా మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా జగన్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు ఇక వీరిద్దరి మధ్య బంధం కూడా ఆసక్తికరమైనదిగా చెబుతారు. కేసీఆర్ జగన్ ఇద్దరూ మంచి స్నేహితులుగా రాజకీయంగా కనిపిస్తారు. ఉమ్మడి ఏపీ రెండుగా మారిన తరువాత వీరి స్నేహం మరింత బలపడింది. జగన్ ఏపీ సీఎం గా గెలవాలని కేసీఆర్ ఎపుడూ కోరుకుంటారు, జగన్ సైతం కేసీఆర్ మంచిని ఆకాక్షిస్తారు. ఇలా తెలుగు నాట ఈ ఇద్దరి బంధం ఎపుడూ చర్చగానే ఉంటుంది. వయసుల మధ్య తేడా ఉన్నా ఈ ఇద్దరి మధ్య అనేక పోలికలు ఉన్నాయి. అలాగే రాజకీయంగా ఇద్దరూ ఇపుడూ గివ్ అప్ ఇచ్చిన సందరాలేు లేవు, ఇపుడు మాజీ సీఎం లుగా ఉంటూ మరోసారి అధికారం కోసం ఈ ఇద్దరు నేతలు తమ ప్రాంతాలలో పోరాడుతున్నారు.

# మార్కెట్‌లో జామ కాయలు కొంటున్నారా..

## కొనేముందు ఇది చూడకపోతే తప్పకుండా బాధపడతారు..!



జామ ఎంపికలో రంగు, తొక్క, మృదుత్వం, బరువు, సువాసన ముఖ్యమని పండ్ల వ్యాపారులు సూచిస్తున్నారు. ఈ ఐదు లక్షణాలు గమనిస్తే మంచి జామను సులభంగా గుర్తించవచ్చు. మార్కెట్‌కు వెళ్లిన ప్రతిసారి జామపండ్లు కొన్నాక ఇంటికి వచ్చి రుచి చూసి నిరాశపడే వారు చాలామందే ఉంటారు. బయట చూడటానికి బాగానే ఉన్న జామ, లోపల పురుగులు పట్టి లేదా చెడిపోయినట్లు ఉండటం సాధారణమే. అయితే కొద్దిగా అవగాహన ఉంటే, మార్కెట్ లోనే తీపి, రుచికరమైన మంచి జామను సులభంగా గుర్తించవచ్చని పండ్ల వ్యాపారులు చెబుతున్నారు. ముందుగా జామ రంగును గమనించాలి. ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్న జామ సాధారణంగా పచ్చిగా ఉంటుంది. పండిన, తీపి జామ రంగు లేత ఆకుపచ్చ లేదా లేత పసుపు రంగులో కనిపిస్తుంది. అయితే పూర్తిగా పసుపు రంగులోకి మారిన జామ అతిగా పండిపోయి ఉండే అవకాశం ఉంటుంది. వాటిలో పురుగులు ఉండే అవకాశం కూడా ఉంది.. అందువల్ల లేత ఆకుపచ్చ, లేత పసుపు మధ్య రంగు ఉన్న జామను ఎంచుకోవడం ఉత్తమం. జామపండు తొక్క కూడా చాలా ముఖ్యమైన సంకేతం. మంచి జామ తొక్క మృదువుగా, శుభ్రంగా ఉంటుంది. ఎక్కువగా ముడతలు, నల్ల మచ్చలు లేదా పెద్ద మరకలు ఉన్న జామను దూరంగా ఉంచడం మంచిది. చిన్న సహజ మచ్చలు పెద్ద సమస్య కాకపోయినా, తొక్క ఎక్కువగా చెడిపోయినట్లయితే లోపల కూడా జామ పాడై ఉండే అవకాశం ఉంటుంది. ఇక చేతితో నొక్కి చూసినప్పుడు జామ కాయ పూర్తిగా గట్టిగా ఉండకూడదు. తేలికగా నొక్కితే కొంచెం మ ృదువుగా అనిపిస్తే అది పండిన జామకు లక్షణం. పూర్తిగా గట్టిగా ఉంటే అది పచ్చి జామ, చాలా మృదువుగా ఉంటే అతిగా పండిపోయిన లేదా కుళ్లిన జామ కావచ్చు. సరైన మృదుత్వం ఉన్నదే రుచికరమైన జామ. జామ బరువును కూడా నిర్లక్ష్యం చేయకూడదు. ఒకే పరిమాణంలో ఉన్న జామల్లో బరువుగా అనిపించేదే ఎక్కువ రసంతో, జ్యూసీగా ఉంటుంది. తేలికగా అనిపించే జామ లోపల పొడిగా ఉండే అవకాశం ఎక్కువ. అలాగే పండిన జామ నుండి కొద్దిగా తీపి సువాసన వస్తుంది. వాసన లేకపోతే అది ఇంకా పూర్తిగా పండకపోయినట్టు. బలమైన లేదా వింత వాసన వస్తే ఆ జామను కొనకుండా ఉండటం మంచిది. కట్ చేసిన తర్వాత జామ గుజ్జు కూడా చాలా చెప్పేస్తుంది. తెలుపు లేదా లేత గులాబీ రంగులో, తాజాగా కనిపించే గుజ్జు మంచి జామకు గుర్తు. గోధుమ రంగు, నీటి గుజ్జు ఉంటే రుచి తగ్గినట్టే. రంగు, తొక్క, మ ృదుత్వం, బరువు, సువాసన.. ఈ ఐదు విషయాలపై శ్రద్ధ పెట్టితే ప్రతిసారి తీపి, రుచికరమైన జామను ఎంచుకోవడం సులభమే.



## హెల్త్ వాయిస్

# బొప్పాయి గింజలు బంగారం కంటే ఎక్కవ..

## ఇలా ఉపయోగిస్తే అద్భుతాలే..!

బొప్పాయి విత్తనాల్లో ఫైబర్, పాపైన్, యాంటీఆక్సిడెంట్లు ఉండి, జీర్ణవ్యవస్థ, కాలేయం, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయని మనోజ్ శర్మ తెలిపారు. సరైన మోతాదులో వాడితే ఆరోగ్యానికి మంచిది. బొప్పాయి తింటున్నప్పుడు అందులోని నల్లని చిన్న విత్తనాలను మనం ఎలాంటి ఆలోచన లేకుండా చెత్తలో పడేస్తుంటాం. కానీ అదే విత్తనాల్లో ఆరోగ్యానికి సంబంధించిన గొప్ప నిధి దాగి ఉందన్న విషయం చాలా మందికి తెలియదు. రోజూ మన చేతుల నుంచి జారిపోతున్న ఈ చిన్న గింజలు సరైన విధంగా ఉపయోగిస్తే శరీరాన్ని లోపలినుంచి శుభ్రపరిచి, అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షించే శక్తిని కలిగి ఉంటాయి. అందుకే ఇప్పుడు బొప్పాయి విత్తనాలు ఆరోగ్య నిపుణుల ద ృష్టిని కూడా ఆకర్షిస్తున్నాయి. ఆయుర్వేదంలో బొప్పాయి విత్తనాలకు ప్రత్యేక స్థానం ఉంది. వీటిలో ఫైబర్, పాపైన్ ఎంజైమ్లు, యాంటీఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, యాంటీబాక్టీరియల్ మూలకాలు సమ ృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ కలిసి శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని వ్యాధులకు ఎదురుగట్టేలా చేస్తాయి. ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన ఆరోగ్య నిపుణుడు మనోజ్ శర్మ చెప్పిన ప్రకారం, బొప్పాయి విత్తనాలు జీర?వ్యవస్థకు ఎంతో మేలు చేస్తాయి. వీటిలో ఉండే పాపైన్ ఎంజైమ్ ఆహారం సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలతో బాధపడేవారికి ఇవి సహజ ఔషధంలా పనిచేస్తాయి. అంతేకాదు, పరిమితంగా ప్రతిరోజూ తీసుకుంటే కాలేయాన్ని నిర్విషీకరణ చేసి ఫ్యాటీ లివర్ సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయని తెలిపారు. బొప్పాయి విత్తనాల్లోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులు, వైరల్ ఇనెక్షన్లు సులభంగా దరిచేరవు. అలాగే వీటిలో ఉన్న ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం కూడా తగ్గుతుంది. ఈ విత్తనాలు పేగులను శుభ్రపరచి కడుపు ఆరోగ్యాన్ని దీరకాలంగా కాపాడతాయి. ఇక విత్తనాలను ఉపయోగించే సరళమైన విధానాన్ని కూడా వీరు వివరించారు. బొప్పాయి గింజలను ముందుగా బాగా కడిగి ఎండలో పూర్తిగా ఆరబెట్టాలి. ఆ తర్వాత మిక్సర్‌లో గ్రైండ్ చేసి పొడి చేసుకోవాలి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటితో లేదా తేనెతో కలిసి అర టీస్పూన్ మాత్రమే తీసుకోవాలి. అలాగే విత్తనాలను స్వల్పంగా నూరి సలాడ్లు లేదా స్మూతీలలో కలిపి కూడా తీసుకోవచ్చు. ఇంకొక ఆసక్తికర విషయం ఏమిటంటే, ఈ విత్తనాలను సుగంధ ద్రవ్యాల్లా కూడా వాడుకోవచ్చు. ఎండిన బొప్పాయి విత్తనాలను నల్ల మిరియాల్లా గ్రైండ్ చేసి కూరగాయలు, సూప్‌లలో తక్కువ మొత్తంలో జోడిస్తే రుచి మాత్రమే కాదు ఆరోగ్యమూ పెరుగుతుంది. రోజూ మనం నిర్లక్ష్యంగా విసిరేస్తున్న ఈ బొప్పాయి గింజలు నిజానికి ఆరోగ్యానికి బంగారం కంటే తక్కువ కాదు. సరైన మోతాదులో, సరైన విధంగా వాడితే ఈ చిన్న విత్తనాలు శరీరాన్ని లోపలినుంచి బలంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి.

విశ్వవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్
కోనసీమ జిల్లా ఎడిషన్

మంగళవారం, 23 డిసెంబర్ 2025
www.viswamvoice.com





# రూ.కోటి 54 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాం..
మూడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల నిర్మాణానికి శంకుస్థాపన, రైతు సేవా కేంద్రం, సిసి రోడ్డు ప్రారంభించిన మంత్రి సుభాష్

**రామచంద్రపురం, కె గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేయనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. రామచంద్రపురం మండలం అన్నయ్యపేటలో, కె.గంగవరం మండలంలోని గంగవరం, ఎర్రపోతవరం గ్రామాలలో నిర్మించనున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి మంత్రి సుభాష్ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత పరీక్షలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. ఒక్కో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల నిర్మాణానికి



రూ. 36 లక్షలు చొప్పున ప్రభుత్వ నిధులు కేటాయించిందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్లతో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత మెరుగుపడతా యని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం నిధులు నూతన ఆరోగ్య కేంద్రాలు నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు.

**రైతు సేవా కేంద్రం, సీసీ రోడ్డు ప్రారంభించిన మంత్రి సుభాష్**

కె.గంగవరం మండలం కూళ్ల గ్రామంలో నూతనంగా రూ. 28.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని , రూ. 18. లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ను మంత్రి సుభాష్ ప్రారంభించారు. సోమవారం ఒక్కరోజే రామచంద్రపురం నియోజవర్గంలో మొత్తం ఒక కోటి 54 లక్షల విలువైన పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం చుట్టారు. దీంతో కే గంగవరం మండలం ప్రజలు, కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాస్, ఎంపీపీ పంపన నాగమణి, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, వ్యవసాయ శాఖ అధికారులు మణిదీప్ కుందూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ ప్రతాప్, వైద్య శాఖ అధికారులు, రైతు అధ్యక్షుడు శివప్రసాద్, సిర్రా రాజకుమార్, నామాని సత్యనారాయణ, సర్పంచ్ పిల్లి రాంబాబు, రవ్వా భూషణం, సాపిరెడ్డి దొరబాబు, బొండా వెంకన్న, శివ, దున్న అన్నవరం, నాగేశ్వరరావు, కూటమి పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ కలెక్టరేట్‌లో సబార్డినేట్ కమిటీ సమావేశం

## సంబంధిత అధికారులకు కీలక దిశానిర్దేశాలు ఇచ్చిన కమిటీ చైర్మన్ తోట త్రిమూర్తులు

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సబార్డినేట్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో సోమవారం విశాఖపట్నం కలెక్టరేట్‌లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వం జారీ చేసిన రెండు జీవోలు నియమావళిని సబార్డినేట్ లెజిస్లేషన్‌గా వివరంగా చర్చించారు. సమావేశంలో కన్నా లక్ష్మీనారాయణ, బండారు శ్రావణి, ఏ.ఎస్. విశ్వనాథ్ తదితర సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ డెంటల్ కోర్సుల్లో ఇన్-సర్వీస్ అభ్యర్థులకు రిజర్వేషన్ విధానాన్ని క్రమబద్ధీకరించేందుకు జారీ చేసిన రెండు జీవోలపై చర్చ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ కోటాలో 30 శాతం సీట్లలో క్లినికల్ స్పెషాలిటీల్లో 15 శాతం, నాన్-క్లినికల్ స్పెషాలిటీల్లో 30 శాతం సీట్లను ఇన్-సర్వీస్ అభ్యర్థులకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రభుత్వ ఆసుపత్రుల్లో స్పెషలిస్టుల అవసరాలకు అనుగుణంగా రూపొందించినట్టు చైర్మన్ తోట త్రిమూర్తులు తెలిపారు. అదనంగా, 2024-25 అకడమిక్ ఇయర్‌కు ప్రత్యేకంగా క్లినికల్ స్పెషాలిటీల్లో ఇన్-సర్వీస్ రిజర్వేషన్‌ను 15 శాతం నుంచి 20 శాతానికి పెంచుతూ సవరణ జారీ చేశారు. ఇది ఒకసారి చర్యగా





అమలు చేయాలని, తదుపరి సంవత్సరాల్లో అవసరాల ఆధారంగా సమీక్షించాలని సంబంధిత విద్యా ఆరోగ్య శాఖ అధికారులకు కమిటీ దిశానిర్దేశం చేసింది. ఈ జీవోలు ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ ప్రకారం జారీ చేశారన్నారు. కాగా నవంబర్ 13, 2024న శాసనసభ శాసన మండలి రెండు సభల్లోనూ టేబుల్ చేశారని పేర్కొన్నారు. రెండవ అంశంగా, హ్యూమన్ ఇమ్యూనోడెఫిషియెన్సీ వైరస్ అండ్ ఏడ్స్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్) యాక్ట్, 2017 కింద రాష్ట్రంలో ఓంబుడ్స్‌మన్ నియామకం ఫిర్యాదుల పరిష్కార విధానాన్ని నిర్దేశించే నియమాలపై చర్చ జరిగింది. ఆంధ్రప్రదేశ్ హ్యూమన్ ఇమ్యూనోడెఫిషియెన్సీ వైరస్ అండ్ ఏడ్స్ (ఓంబుడ్స్‌మన్ అండ్ లీగల్ ప్రొసీడింగ్స్) రూల్స్, 2022ను రూపొందించారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌ను ఓంబుడ్స్‌మన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల స్వీకరణ, విచారణ రికార్డుల నిర్వహణ విధానాలను వివరంగా పేర్కొన్నారు. ఈ నియమాలు డిసెంబర్ 6, 2022 గెజిట్‌లో ప్రచురితమైనవి కాగా, నవంబర్ 15, 2024న శాసనసభ శాసన మండలి సభల్లో టేబుల్ చేశారన్నారు. ఈ నియమాల అమలు కోసం సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని కమిటీ స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది.సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఈ ఆదేశాలు నియమాలు చట్టబద్ధంగా, సరైన ప్రక్రియలో జారీ అయ్యాయని చెప్పరు. ప్రజల హితాన్ని కాపాడే విధంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సమావేశం శాసన వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే దిశగా ముఖ్యమైనదని చైర్మన్ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఈ దిశానిర్దేశాలను తక్షణమే అమలు చేయాలని కమిటీ సూచించింది. దీని ద్వారా ప్రభుత్వ విధానాలు మరింత సమర్థవంతంగా పని చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

రాజీవ్ గృహకల్ప లబ్దిదారులకు

# ఇండ్ల పట్టాలు పంపిణీ



## ఎమ్మెల్యే వేగుళ్ళకు నీరాజనం

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట ఏడిద రోడ్‌లో కాంగ్రెస్ హయంలో రాజీవ్ గ ృహ కల్ప అపార్ట్మెంట్లు జి ప్లస్ వన్ నిర్మాణం ఆరంభించారు. నిధులు కొరత తో మద్యలోనే నిలిచిపోయింది. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆ నిర్మాణాలకు గ్రాంట్ మంజూరు చేయించారు. లబ్ధిదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా వాటి నిర్మాణం పూర్తి చేసి వారికి అందించారు. కాగా టెక్నికల్‌గా అందులో నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వలేదు. పట్టాల కోసం వారు పద్దెనిమిది ఏళ్ళుగా ఎదురుచూసారు. ఇన్నాళ్ళకు తమ కల నెరవేరిందని అక్కడి నివాసులు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు నీరాజనాలు పట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న ఇళ్ళ పట్టాలు చేతికి అందటంతో రాజీవ్ గృహకల్ప లబ్దిదారులు కళ్ళల్లో ఆనందం చూశానని అన్నారు. తొలుత టిడ్కో అపార్ట్ మెంట్స్ వద్ద ఎమ్మెల్యే వేగుళ్ళ ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప లబ్దిదారులకు ఇండ్లపట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ప్రారంభించి, కొంతమందికి మంత్రి ఇండ్ల పట్టాలు పంపిణి చేశారు. అనంతరం సాయంత్రం ఎమ్మెల్యే వేగుళ్ళ రాజీవ్ గ ృహకల్ప లో ఈ కార్యక్రమాన్ని కొనసాగించి 297 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మత్సా నాగబాబు, గుత్తల సత్తిబాబు, వేమగిరి మోసె, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, హౌసింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పలువురు కుటుంబాలను పరామర్శించిన శ్రీకాంత్..

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలంలో ఇటీవలే మరణించిన పలువురు కుటుంబాలను అమలాపురం నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ మండల నాయకులతో కలిసి పరామర్శించారు. మొగళ్ళమూరు గ్రామ సర్పంచ్ రాయుడు విష్ణు తండ్రి రాయుడు సత్యనారాయణ,అల్లవరంలో బొక్క శ్రీను తల్లి బొక్కా సత్యవతి, డి రావులపాలెం సర్పంచ్ వుంద్రు భగవాన్ దాస్, తాడికోన గ్రామంలో దాసరి గోవిందరాజు



కుటుంబాలను శ్రీకాంత్ సోమవారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లవరం మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, ఎంపీపీ ఇళ్ల శేషారావు, ఉందురూ వెంకటేష్,పల్లి జేమ్స్, కంపానీ రాజేష్, పెనుమాల రాహుల్, బడుగు నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# నాయరా పెట్రోల్ బంక్ వార్షికోత్సవం



**మండపేట మండలం, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం కేశవరంలో కేశవరం బొమ్మూరు రోడ్డులోని దూలం నాని ఫ్యూల్ ఇవి ఛార్జింగ్ హబ్ నాయరా పెట్రోల్ బంక్ ప్రథమ వార్షికోత్సవం సోమవారం జరిగింది. ఈ వార్షికోత్సవం సందర్భంగా రాజవోలు శ్రీ లక్ష్మి కృష్ణ బృందావనం వృద్ధ ఆశ్రయం సాటిలైట్ సిటీ లో వున్నా అమ్మ నాన్న ఓల్డేజ్ హోమ్ లో వృద్దులకు అన్నదానం నిర్వహించారు. దూలం నాని ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు, సలాది శివ, మాజీ ఎంపీటీసీ తుపాకుల ప్రసన్నకుమార్, కూసు దొరజీ, ముక్కపాటి రాజు, పెదపాటి రెడ్డి రావు, నాని మిత్రులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు

# నిధుల మంజూరు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** రూ. 1కోటితో రహదారుల మరమ్మత్తులు, కల్వర్టుల నిర్మాణం పనులు కొత్తపేట నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు అయ్యాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు తెలియజేశారు. కొత్తపేట మండలం కొత్తపేట బ్రిడ్జి నుంచి వానపల్లి వరకు రహదారి మరమ్మత్తులకు రూ.40లక్షలు, కొత్తూరు సెంటర్ నుంచి సంధిపూడి వరకూ ప్రధాన రహదారి మరమ్మతులకు రూ.37 లక్షలు, ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23లక్షలు ఆర్ అండ్ బి నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని ఆయన తెలియజేశారు.



మారేడుబాక గ్రామ వైసిపి పార్టీ అధ్యక్షులుగా

# మట్టపర్తి గోవిందరాజు



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం మారేడుబాక గ్రామ వైసిపి పార్టీ కమిటీ నియామకం జరిగింది. మారేడుబాక గ్రామ పార్టీ అధ్యక్షులుగా మట్టపర్తి గోవిందరాజు రెండోవసారి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మాట్లాడుతూ రెండోవసారి ఎంపికైన గోవిందరాజుకు అభినందనలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు ఇచ్చినా ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని పార్టీకి పూర్వవైభవాన్ని గ్రామంలో తీసుకురావాలని తెలియజేశారు. గోవిందరాజు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులును దుస్సాలువతో సత్కరించి రెండోవసారి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ శక్తివంచన లేకుండా పార్టీకి కార్యకర్తలకి అనుసంధాన కర్తగా ఉంటానని తోటకి మాటిచ్చారు. మండపేట మండల కన్వీనర్ అడబాల బాబ్జి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులుగా గండి నరేంద్రబాబు, మంజులూరి దుర్గాదేవి ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, అనుబంధ కమిటి విభాగాల గ్రామ కమిటీ ప్రతులను త్రిమూర్తులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐటి విభాగం కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, చొల్లంగి రాజశేఖర్, వాసంశెట్టి కామేశ్వరరావు, వాసంశెట్టి మణికంఠ, కొమ్మన భవాని శంకర్, సుంకర రాజు, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలకు

# న్యాయమైన పరిష్కారం అందించడమే పోలీస్ లక్ష్యం

## 29 ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ రాహుల్ మీనా

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 29 ఫిర్యాదులు స్వీకరించారు. వీటిలో కుటుంబ తగాదాలు, ఆస్తి వివాదాలు, పాత కేసులకు సంబంధించిన



అంశాలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్యను ఓపికగా ఆలకించిన ఎస్పీ, చట్టపరంగా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలు, డీఎస్పీలకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై వెంటనే విచారణ చేపట్టి, వారం రోజుల్లో పురోగతి నివేదిక సమర్పించాలని సూచించారు. ప్రజల సమస్యలకు న్యాయమైన పరిష్కారం అందించడమే పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ రాహుల్ మీనా స్పష్టం చేశారు.

# బిసి చైతన్య వేదిక కొత్తపేట మండలం కమిటీ సభ్యులు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** బిసి చైతన్య వేదిక కొత్తపేట మండలం కమిటీ అధ్యక్షులుగా కదలి పార్థసారధి ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి వెంకటరమణ జనరల్ సెక్రటరీగా మట్టా బాలు జాయింట్ సెక్రటరీగా యాళ్ళ బంగారురాజు ఆర్గనైజింగ్ సెక్రటరీ గాదేవగుప్తాపు నాగేంద్ర ట్రెజరర్‌గా బయ్యే రాంబాబు ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేఖాడి సురేష్ మీడియా కో ఆర్డినేటర్‌గా వానపల్లి వెంకట ప్రసాద్ కో-ఆర్గనైజింగ్ సెక్రటరీగా ర్యాలి సాయి ప్రసాద్ ఎన్నుకోబడినారు. వీరందరికి పేరు పేరు నా హృదయపూర్వక ధన్యవాదములు. శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యా బాల మందిర్‌లో

# శ్రీనివాస్ రామానుజన్ జయంతి వేడుకలు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూలులో రామానుజన్ 138 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆమె మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఈరోడ్ రామానుజన్ జన్మించారు.చిన్న వయస్సులోనే గణితంలో అదుతేమైన ప్రతిభ చూపారు. త్రికోణమితి ఇతర గణిత శాస్త్ర అంశాలను స్వయంగా నేర్చు కున్నారు సొంతంగా సిద్ధాంతాలు రూపొందించారు సంఖ్యాశాస్త్రం, విశ్లేషణ అనంత శ్రేణులు వంటి రంగాల్లో అపారమైన సేవలు అందించారు.1729 సంఖ్య యొక్క ప్రాముఖ్యతను వివరించి అందరినీ ఆశ్చర్య పరిచారు.ప్రపంచ గణిత మేధావి 32 సంవత్సరాల వయస్సు లో మరణించారు ఆయనకు ఎంతో ఇష్టమైన “1729 “ఆకారంలో మా విద్యార్థులు కూర్చోన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం గణిత ఉపాధ్యాయుడు కుసుమ సుధాకర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.



# నియోజకవర్గంలో ఎక్కడ యూరియా కొరత లేదు

## మీ రాజకీయాల కోసం రైతులను రోడ్డు ఎక్కించకండి : బూసి జయలక్ష్మి



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు ఆధ్వర్యంలో యూరియా, రైతు సేవా కేంద్రాల ద్వారా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపేట నియోజక వర్గంలో ఎక్కడ యూరియా కొరత లేదు. ఇది వైసీపీ నాయకుల వారు సృష్టించిన కృత్రిమ కొరతే తప్ప అన్ని రైతు సేవా కేంద్రాల్లో అన్ని సొసైటీ బ్యాంకుల్లో అందుబాటులో యూరియా ఉంది. కొత్తపేట మండలంలో సొసైటీలో 750 బస్తాలు, రైతు సేవా కేంద్రాల్లో 650 బస్తాలు, డీలర్స్ దగ్గర 670 బస్తాలు అందుబాటులో ఉన్నాయి. రైతులు అధైర్య పడవద్దు, వైసిపి నాయకులు చెబుతున్నట్టు యూరియా ధర 265.50 పైసలు ధర మాత్రమే ఉంది. ఎక్కువ ధరకు అమ్మడం,ఏ కేంద్రంలో కూడా జరగడం లేదు. ఇది రైతు ప్రభుత్వం. రైతు విషయంలో పారదర్శకంగా వ్యవహరించడంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానంద రావు, అలాగే అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలుగా ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులందరూ జై కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గనిశెట్టి వీరేష్ ,కొత్తపేట టౌన్ పార్టీ అధ్యక్షులు వాసంశెట్టి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ విల్ల మారుతి. కొత్తపేట మండలం ప్రధాన కార్యదర్శి కదలి బీమా, వానపల్లి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు పాలాబత్తుల సుబ్రహ్మణ్యం,అవిడి సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు సూరవరపు రామకృష్ణ, బూసి విష్ణుమూర్తి, పాలింగి ఆశీర్వాదం, చోడ పనీడి భాస్కరరావు మరియు రైతులు పాల్గొన్నారు,

మత్తు పదార్థాలకు బానిసలై

# భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : టౌన్ ఎస్ఐ రాము

**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును అంధకారంలోకి తీసుకు వెళ్ళవద్దని మండపేట టౌన్ ఎస్ఐ రాము పేర్కొన్నారు. మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేఖ ఉద్యమ పోస్టర్లను స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. రాము ఆవిష్కరించారు. మద్యం, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ఐవైఎం ఐడియల్ యూత్ మూవ్ మెంట్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 22 నుండి 31 వ తేదీ వరకు 10 రోజులపాటు యువకులను చైతన్య పరిచే కార్యక్రమాలు చేపడుతుందని మండపేట ఐవైఎం అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవైఎం సంస్థ కార్యదర్శి మున్నా, రెహ్మాన్, అజహర్, జాబిర్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.



# వాడపల్లి వెంకటేశ్వర స్వామి నిత్య అన్నప్రసాదానికి విరాళం



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధ చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామికి అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం ఆరిపాక గ్రామానికి చెందిన రావడ రవికుమార్, అనురాధ దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి రూ.53,786/- విరాళాన్ని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుకు అందజేశారు.ఈ సందర్భంగా రావడ రవికుమార్ మాట్లాడుతూ భక్తులకు నిత్యం అన్నప్రసాదం అందించే ఈ పవిత్ర కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.ఈ సందర్భంగా విరాళ మొత్తాన్ని ఆలయ అధికారులకు అందజేశారు. భక్తుల సహకారంతోనే నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని ఆలయ అధికారులు పేర్కొన్నారు. సమాజ సేవా భావంతో ముందుకు వచ్చిన రావడ రవికుమార్, అనురాధ దంపతులు అభినందించారు. వారి కుటుంబ సభ్యులకు స్వామి దర్శనం అనంతరం స్వామి చిత్రపటాన్ని తీర్ధ ప్రసాదాలను అందజేశారు.

విశ్వం వాయిస్
అవినీతిపై - అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
కాకినాడ జిల్లా ఎడిషన్
మంగళవారం, 23 డిసెంబర్ 2025
www.viswamvoice.com



కాకినాడ ఆర్ఎస్ బ్రదర్స్‌లో

# సినీనటి నిధి అగర్వాల్ సందడి



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడలో సినీనటి నిధి అగర్వాల్ సందడి చేశారు. కాకినాడ మెయిన్ రోడ్లో నూతనంగా ఏర్పాటుచేసిన ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ షో రూంను నిధి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిధి రాక కోసం పలువురు ఎదురుచూశారు షాపింగ్ మాల్లో ఉన్న మూడు అంతస్తులను సందర్శించి అక్కడ ఉన్న వివిధ రకాల చీరలు దుస్తులను పరిశీలించారు. అనంతరం బయట ఏర్పాటు వేదికపై తెలుగులో ముద్దు ముద్దు పదాలతో ప్రసంగించారు. తాను ప్రభాస్ సరసన రాజా సాబ్ సినిమాలో నటిస్తున్నానని చెప్పారు. అలాగే కాకినాడకు రావడం తన అద ృష్టం ఎక్కడ ప్రజలు ఎంతో ఆనంద ఉషారుగా ఉంటారన్నారు. అనంతరం నిధి సభ పైన నృత్యాలు చేసి ప్రేక్షకులను అలరించారు. అశేష ప్రేక్షకులు రావడంతో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు.

# తూరంగి గ్రామాన్ని పొల్యూషన్ నుండి రక్షించండి

పిజిఆర్ఎస్‌లో పితాని ఫిర్యాదు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో శ్రీ తురంగేశ్వర నగర్ ఇండ్ల మధ్యన అనధికారికంగా యాసిడ్ ట్యాంకర్ల ద్వారా ప్లాస్టిక్ డబ్బాలలోకి ఫిల్లింగ్ చేస్తున్నారు దీనిపై కలెక్టర్ గ్రీవెన్స్ కు జనసేన నాయకులు మాజీ ఎంపిటిసి పితాని వెంకట రాము ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుపై జిల్లా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటావని తెలియజేయడం జరిగింది. యానాం రోడ్‌లోని రైస్ మిల్లు నుండి ధాన్యం యొక్క దూగర రోడ్డు మీద ప్రయాణం చేసే ప్రయాణికుల పైబడి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని తక్షణ దీనిని నివారించవలసిందిగా ఫిర్యాదు చేయడం జరిగింది. సంబంధిత పొల్యూషన్ అధికారులు ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సదరు మిల్లు పై చర్యలు తీసుకుంటావని ఈ సందర్భంగా తెలియజేశారు.

అధికారులు సకాలంలో

# సమస్యలను పరిష్కరించాలి

## పీజీఆర్ఎస్‌కు 556 అర్జీలు



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీల అధిక ప్రాధాన్యతనిస్తూ సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక జిల్లా స్థాయి కార్యక్రమం జరిగింది. ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్ఓ జె.వెంకటరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ.త్రినాథ్ తదితర అధికారుల హాజరై కాకినాడ చుట్టుపక్కల ప్రజల నుంచి దరఖాస్తులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జేసీ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, అన్నదాత సుఖీభవ పథకం వంటి అంశాలపై మొత్తం 556 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జేసీ అపూర్వ భరత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలకు తగిన పరిష్కారం చూపాలన్నారు. ఆయా శాఖలో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించి, తప్పనిసరిగా నిరీ?త గడువులోగ పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జేసీ అపూర్వ భరత్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న

# సవరణలు రద్దు చేయాలి



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర ప్రభుత్వం చేసిన సవరణలు రద్దు చేయాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం.దుర్గా ప్రసాద్, రైతు కూలీ సంఘం నాయకులు కర్నాకుల వీరాంజనేయులు తదితరులు మాట్లాడుతూ 2005లో వామపక్షాల మద్దతుతో నడిచిన యుపిఎ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు కొంతవరకు ఉపశమనం కలిగిస్తున్న ఈ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి పాలకులు గత చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసులు ఈ దేశాన్ని పరిపాలిస్తున్నారని, ఈ చట్టానికి ఉన్న గాంధీ పేరును తొలగించారని, పనిదినాలు పెంచకుండా తగ్గించే కుట్ర చేస్తున్నారని నాయకులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకుండా రాష్ట్రాలు 40 శాతం భరించాలని పేర్కొనడం దారుణమన్నారు. రాష్ట్ర ఎంపీలు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని వారు డిమాండ్ చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో 200 రోజులు పనులు కల్పించి, రోజు కూలీ 600రూ. ఇవ్వాలని, పట్టణాల్లో కూడా ఉపాధి హామీ చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి.బేబీరాణి, పలివెల వీరబాబు, కెఎస్.శ్రీనివాస్ నీలపాల సూరిబాబు, టేకుముడి ఈశ్వరరావు, కాకినాడ రూరల్ కన్వీనర్ తిరుమల శెట్టి నాగేశ్వరావు, సిపిఐ నాయకులు ఎ.భవాని, న్యూ డెమోక్రసీ నాయకులు జి.ఆదినారాయణ, ఎం.ఏసు బాబు, జి.బాలరాజు, ఆర్.రఘువులు, సిపిఎం నాయకులు మేడిశెట్టి రమణ, మలక రమణ, కె.వీరబాబు, ఎన్.సూర్యనారాయణ, టి.రాజా, అజయ్, చంద్రమళ్ళ పద్మ, జి.భూలక్ష్మి, కె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# రూ.2,63,92,000తో శంఖవరం మండల బడ్జెట్ ఆమోదం...!

## మిగులు బడ్జెట్ రూ.61,100 మాత్రమే - బడ్జెట్ ప్రతులను చదివిన ఏఓ పుష్పమీకీర్తి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండల ప్రజా పరిషత్తుకు 2026-2027ఆర్థిక సంవత్సరానికి రూ. 263092000 ఆదాయం (వస్తుందని భావిస్తూ)తో వార్షిక అంచనా బడ్జెట్టును మండల ప్రజా పరిషత్తు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించించింది. ఈ మొత్తంలో అంచనా వ్యయం రూ. 263030900లు పోనూ మిగిలిన రూ. 61,100 ను మిగులుగా చూపుతూ బడ్జెట్టును ఖరారు చేసారు. మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండలాధీశుడు పర్వత గుర్రాజు (రాజబాబు) అధ్యక్షతన బడ్జెట్టు సమావేశాన్ని సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు నిర్వహించారు. 2025-2026 వార్షిక ఆదాయం, వ్యయాలు, నిల్వ, సవరణ బడ్జెట్ నివేదికను, అలాగే 2026-2027 ఆర్థిక సంవత్సరపు అంచనా ఆదాయం, వ్యయం, మిగులు నిధుల ప్రతిపాదిత బడ్జెటు పూర్తి పాఠాన్ని కార్యాలయ పరిపాలనాధికారిణి పుష్పమీకీర్తి సభకు చదివి వినిపించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి మండల ప్రజా పరిషత్తునకు వచ్చే ఆదాయ వనరులు సాధారణ నిధులుగా స్టాంపుల అమ్మకం సుంకం పద్దు నుంచి రూ. 19,00,000, ప్రభుత్వ నుంచి రూ. 8 తలసరి నిధుల పద్దు నుంచి రూ. 45,62,00, సీనరేజీ సుంకం విధింపు పద్దు నుంచి రూ. 88,800, మొత్తం రూ. 24,45,000. రెండున్నర శాతం వర్కింగ్ బ్యాలెన్స్ తగ్గింపు నిధులుగా రూ. 61,100లు పోనూ మొత్తం రూ.23,83,900 అంచనా ఆదాయం వస్తుందని బడ్జెట్ రూపకల్పన చేశారు. ఈ నిధులు మొత్తం నుంచి 23 శాతం పనులకు రూ. 5,48,300, అలాగే 15 శాతం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి రూ. 3,57,600, అలాగే 6 శాతం షెడ్యూల్డ్ తెగల అభివ ృద్ధికి రూ. 1,43,00, దాంతో బాటే 15 శాతం స్త్రీ శిశు సంక్షేమం, అభివ ృద్ధికి రూ. 3,57,600, అలాగే 12 శాతం అత్యవసర మంచినీటి సౌకర్యం కల్పనకు రూ. 2,86,100, అలాగే 15 శాతం కార్యాలయ నిర్వాహణకు రూ. 3,57,600, అదే విధంగా 4 శాతం అత్యవసర కంటింజెంటుకు రూ. 95,300, చివరిగా 10 శాతం విద్య, వైద్యం, వ్యవసాయం. పశుగణ అభివృద్ధికి రూ. 2,38,400 ల చొప్పున నిధులను కేటాయించారు. ఈ నిధుల నుంచి 23 శాతం పనుల పద్దు కింద 2025-26 సంవత్సరం సవరణ బడ్జెట్లో రూ.5,25,900లు, 2026-27 సంవత్సరం బడ్జెట్ అంచనాలో రూ. 5,48,300 ఆదాయంగా చూపారు. ఈ ఆదాయంతో మండల ప్రజా పరిషత్తు పరిధి గ్రామాల్లో పాఠశాల భవనాలు, రోడ్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాల మరమ్మత్తులు, అభివ ృద్ధికి వినియోగిస్తారు. 15 శాతం షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి పద్దు కింద 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 3,43,000/-లు, 2026-27 సంవత్సర అంచనా బడ్జెట్టులో రూ. 3,57,600 ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదిత ఆదాయంలో 1/3 వంతు షెడ్యూల్ కులాల సహకార సంస్థకు చెల్లించి, మిగిలిన 2/3 వంతు మండలంలోని షెడ్యూల్ కులాల అభివ ృద్ధికి వినియోగిస్తారు. 6 శాతం షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి పద్దులో 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 1,37,200లు, అలాగే 2026-27 సంవత్సరపు బడ్జెట్ అంచనాలో రూ. 3,57,600 ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదించబడిన ఆదాయంలో 1/3 వంతు షెడ్యూల్ తెగల సహకార సంస్థకు చెల్లించి మిగిలిన 2/3 వంతు మండల షెడ్యూల్ తెగల అభివృద్ధికి వెచ్చిస్తారు. 15 శాతం స్త్రీ, శిశు సంక్షేమం, అభివ ృద్ధి పద్దునకు 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 3,43,000, అలాగే 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 3,57,600లు ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదిత ఆదాయంలో మండల గ్రామాల్లో స్త్రీ, శిశు సంక్షేమ అభివ ృద్ధికి ఖర్చు చేస్తారు. 12 శాతం అత్యవసర మంచినీటి సౌకర్యం పద్దులో 2025-26 ఏడాది సవరణ బడ్జెట్ లో రూ. 2,74,400 లు, అలాగే 2025-26 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 2,86,100 ఆదాయంగా చూపారు. దీన్ని మండల గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి ప్రాంతాల్లో ఆ సమస్య పరిష్కారానికి అత్యవసరానికి ఖర్చు చేస్తారు. 15 శాతం కార్యాలయ నిర్వాహణా పద్దులో 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 3,43,000లు, 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 3,57,600 ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదిత ఆదాయాన్ని మండల పరిషత్తు కార్యాలయ పన్ను, కుళాయి పన్ను, స్టేషనరీ, వాహనాల అద్దె, కరెంటు, టెలిఫోన్, పోస్టేజి, సమావేశాల నిర్వహణకు, సిబ్బంది ప్రయాణ భత్యాలకు ఖర్చు చేస్తారు. 4 శాతం అత్యవసర కంటింజెంటు పద్దులో 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్లో 91,300, 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 95,300 దాయంగా పేర్కొన్నారు. ఈ ప్రతిపాదిత సొమ్మును న్యాయవాదులకు రుసుములు, ఆటల పోటీలు తదిరాలకు ఖర్చు చేస్తారు. 10 శాతం విద్య, వైద్య, సేద్య, పసుగణాభివ ృద్ధి పద్దులో 2025- 2026 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 2,28,600 లు, 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ.2,38,400 ఆదాయంగా చూపారు. దీన్ని అత్యవసరానికి, ఏ ఇతర పద్దునకు గాని మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశ తీర్మానానికి లోబడి బదలాయిస్తారు. సామాజిక అభివ ృద్ధి పద్దు క్రింద 2025-2026 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 85,30,000 లు, 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 89,55,000లు ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదిత ఆదాయాన్ని సిబ్బంది జీత భత్యాలకు ప్రభుత్వ కోశాగారం ద్వారా చెల్లిస్తారు. సిబ్బంది ప్రయాణ భత్యాలకు 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్ రూ. 50,000లు, 2026 - 27 సంవత్సరం బడ్జెట్టు అంచనాలో రూ.50,000లు ఆదాయం ప్రభుత్వం నుంచి విడుదలవ్వగా ఆపై ఖర్చు చేస్తారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుల గౌరవ వేతనం, గౌరవ ఎంపీటీసీ సభ్యుల ప్రయాణ భత్యాలకు 2025-2026 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 4,42,000 లు, 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 4,42,000 ఆదాయ, వ్యయాలుగా చూపారు. ప్రాథమిక విద్య పద్దులో 2025-26 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 91150000 లు, 2026-27 సంవత్సరపు బడ్జెట్టు అంచనాలో రూ. 95700000 లను ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదిత ఆదాయాన్ని ఉపాధ్యాయ సిబ్బంది జీత భత్యాలకు ప్రభుత్వ కోశాగారం నుంచి చెల్లిస్తారు. జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు 2025-26 సంవత్సరానికి రూ. 150000000లు, 2026-27 సంవత్సరానికి రూ. 198600000 ఆదాయ, వ్యయాలుగా చూపారు. 15 వ ఆర్థిక సంఘ నిధులు పద్దుకు 2025-26వ సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 55,00,000 లు ఆదాయంగానూ, 2026-27 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 5500000 లను వ్యయంగా చూపారు. ఈ వ్యయాన్ని 15వ ఆర్థిక సంఘం నిబంధనలకు లోబడి ఖర్చు చేస్తారు. 2025-2026 ఏడాది సవరణ బడ్జెట్టులోని మిగులును కలుపుకుని 2026-2027 ఏడాది బడ్జెట్టులో చూపిన ఆదాయాలు కేవలం వస్తాయని అంచనాతో మాత్రమే వ్యవ గణాంకాలను రూపొందించారు. వాస్తవానికి వచ్చిన నికర ఆదాయాన్ని మాత్రమే ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి వ్యయం చేస్తారు. ఈ బడ్జెట్టు సమావేశంలో మండల ప్రజా పరిషత్తు ఉపాధ్యక్షులు ధారా వెంకటరమణ, ఈగల అమ్మాజీ, ఎంపీడీవో జి.కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచులు, మండలంలోని ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేళంగి గ్రామంలో తొలి మహిళ కార్యదర్శిగా ఉమామహేశ్వరి



**కాకినాడ రూరల్ (కరప), విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం వేళంగి పంచాయతీలో గ్రాడ్యుట్ యూత్ సభ్యులు ముఖ్యంగా ఎర్రవిక్రమ్, తెలుగుదేశం నాయకులు పట్టాభి సమక్షంలో కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం జరిగింది. పంచాయతీ శాఖలో పదోన్నతులు నేపథ్యంలో గ్రేడ్ వన్ కార్యదర్శిగా పదోన్నతిపై వేళంగి గ్రామం పంచాయతీ కార్యదర్శిగా పిన్నిశెట్టి ఉమా మహేశ్వరి బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలో సాదరంగా స్వాగతించి నాయకులు, గ్రామస్తులు, గ్రాడ్యుయేట్ యూత్ సభ్యులు తొలి మహిళా కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పి. ఉమామహేశ్వరిని సోమవారం ఉదయం సన్మానించి సత్కరించారు. ఈ పంచాయతీలో ఇప్పటివరకు కార్యదర్శిగా పనిచేసిన పి.వీరభద్రరావు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పై రామచంద్రపురం బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఆయన సేవలను కొనియాడుతూ గౌరవంగా సన్మానించి సత్కరించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గతంలో వేళంగి గ్రామంలో కార్యదర్శిగా చేసినటువంటి ప్రస్తుతం కాజులూరు ఎంపీడీవోగా ఉన్న ముమ్మిడి ముమ్మిడి చక్రపాణి రావు హాజరయ్యారు ఆయనను కూడా గౌరవించి సన్మాన కార్యక్రమం చేశారు. కార్యదర్శి ఉమామహేశ్వరి మాట్లాడుతూ వేళంగి గ్రామానికి రావడం నాద ృష్టంగా భావిస్తున్నాను, ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం అహర్నిశలు పనిచేస్తానని, సమస్య మీద వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయడమే లక్ష్యంగా క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ ఉన్న ప్రజలందరూ నాకు సహాయ సహకారాలు ఆశిస్తారని మీ నుండి ఆశిస్తున్నానని అన్నారు.పి. వీరభద్రరావు మాట్లాడుతూ ఈ గ్రామాన్ని వదిలి వెళ్లడం బాధాకరంగా ఉందని, ఇక్కడ ఉన్న గ్రాడ్యుట్ యూత్ సభ్యుల సహాయ సహకారాలు ఎన్నటికీ మరువలేనని, ప్రతి ఒక్కరికి హ ృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి సభ్యులందరికీ సభ్యులందరికీ చక్రపాణి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెలుగుల లచ్చారావు, పురం సత్య ప్రసాద్, పట్టా రవికుమార్, పండు, జనసేన నాయకులు మోకన అశోక్ కుమార్, వాసంశెట్టి సుబ్బారావు, వైసిపి నాయకులు సాన శ్రీను, గుత్తుల బాల యేసు, గ్రాడ్యుట్ యూత్ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీలపై

# అక్రమ వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు

## ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రహదారులు, డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎం.వి.వి. సత్యనారాయణ పేర్కొన్నారు. సోమవారం ఉదయం కాకినాడ నగరంలోని సినిమా రోడ్లలో మంత్రి ప్రగడ వారి సత్రం వద్ద డ్రైనేజీపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తుల వద్దకు ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు. డ్రైనేజీలను ఆక్రమించి వ్యాపారాలు చేయడం తగదని, కేటాయించిన షాపులలోనే వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులకు సూచించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న అక్రమాలను వెంటనే తొలగింపజేశారు. అలాగే డ్రైనేజీపై ఉన్న అన్ని ఆక్రమణలను తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సంత చెరువు ప్రాంతం, పండ్ల మార్కెట్ పరిసరాల్లో రోడ్డుపై ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారినీ రోడ్డు మార్జిన్‌ను ఆక్రమించుకుని వ్యాపారం చేయడం సరికాదని, మార్జిన్‌కు బయటే వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారస్తులకు స్పష్టంగా సూచించారు.ఈ సందర్భంగా సంత చెరువు వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను కూడా ఇంచార్జ్ కమిషనర్ సందర్శించారు. అక్రమంగా వ్యాపారాలు జరుగుతున్నట్లు గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే వాటిని తొలగించాలని సంబంధిత వ్యాపారస్తులకు, అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ వెంట అదనపు కమిషనర్ కే.టి. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, ఈఈ ఆదినారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ చైర్మన్ ఛాంబర్ ప్రారంభం



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధిని సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ (సీఎపివి) యూనిట్‌కు సంబంధించి, కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో చైర్మన్ ఛాంబర్‌ను ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సమర్థవంతంగా గుర్తించి, వేగవంతమైన పరిష్కారానికి విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అభివ ృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయడమే లక్ష్యంగా సివిఎపి యూనిట్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ యూనిట్‌కు ప్రత్యేక అధికారిగా అదనపు కమిషనర్ కే.టీ. సుధాకర్ వ్యవహరిస్తుండగా, నియోజకవర్గ యాక్షన్ ప్లాన్ యూనిట్ సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సివిఎ పి టీమ్ సభ్యులు వడ్డి సూర్య కుమారి,బండారు జ్యోతి సుష్మ,పాలికా దేవిక,నంబారు సాయి పూజ,మహమ్మద్ షబీనా, ఉన్నారని,అలాగే యంగ్ ప్రొఫెషనల్ మేచినేని దివ్య రాణి వ్యవహరిస్తున్నారన్నారు. నూతనంగా ప్రారంభమైన చైర్మన్ ఛాంబర్ ద్వారా నియోజకవర్గానికి సంబంధించిన అభివ ృద్ధి ప్రణాళికలు, ప్రజా ఫిర్యాదులు, యాక్షన్ ప్లాన్ యూనిట్ మరింత సమర్థవంతంగా పర్యవేక్షించనున్నట్లు ఎమ్మెల్యే వనమాడి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కమిషనర్ ఎన్‌వివి సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటీ సుధాకర్, ఎస్ఈ పి.వెంకట్రావు, డిప్యూటీ కమిషనర్ కే.శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి చరణ్, డిసిపి కృష్ణారావు, టిపిఆర్ఓ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

మంగళవారం, 23 డిసెంబర్ 2025
www.viswamvoice.com





బొడ్డు చేతుల మీదుగా

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజానగరం మండలంలో ఇటీవల అనారోగ్యానికి గురైన బాధిత కుటుంబాలకు రాజమహేంద్రవరం రుడా చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను అందించారు. సోమవారం బూరుగుపూడి గేటు వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీరాంపురం గ్రామంలోని ఇరువురు బాధితులకు సుమారు 70 వేల రూపాయల, రెండు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ కమ్యూనికేషన్, విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్, బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ సభ్యులు గంగిశెట్టి చంటిబాబు, తనకల్లు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరంగపట్నంలో ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శ్రీరంగపట్నంలో ఘనంగా నిర్వహించారు. శ్రీరంగపట్నం, కోటి,గరగలం పాలెం తదితర గ్రామాల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వైకాపా శ్రేణులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాలుస్తూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందఠరేగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటి సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, గణేశుల పోశయ్య, సూరిశెట్టి కుటుంబరావు, బోడపాటి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

కనుపూరు స్మశాన వాటికకు

## నీటి సౌకర్యం కల్పించిన కంబాల

కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** కోరుకొండ మండలం కనుపూరులోని స్మశాన వాటికకు నూతనంగా బోర్ వేయించి విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గత కొన్ని ఏళ్లుగా నెలకొన్న సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామస్తుల ఎన్నోఏళ్ల నాటి సమస్యను పరిష్కరించినందుకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కణుపూరు గ్రామంలో స్మశాన వాటికలో గత 30 ఏళ్ల నుంచి ప్రధానంగా వాటర్ సమస్య నెలకొందని,గ్రామంలో ఎవరైనా చనిపోతే స్మశాన వాటికలో దహనం చేసిన, తరువాత స్నానాలు చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇటీవలే ఈ సమస్యలను కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన 50వేలు పైబడి ఆర్థిక సహాయాన్ని సోమవారం గ్రామస్తులకు అందజేసి, స్మశాన వాటికలో నూతనంగా బోర్ వేయించమన్నారు. ఈ కార్యక్రమంలో అన్నం చెల్లరావు, రమణ, వీరబాబు, గ్రామస్తులు, భారతీయ జనతా పార్టీ యువత తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కి అంతరాయం కలిగించవద్దు..



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి రూరల్ బొమ్మూరు మండలం శ్రీ శ్రీ దోసాలమ్మ అమ్మవారి ఆలయం నుండి రైల్వేస్టేషన్ కి వెళ్ళు ప్రధాన రహదారి (ఆర్ అండ్ బి)రోడ్ బాలాజీపేట సెంటర్ వరకు రోడ్ కు ఇరువైపులా వ్యాపా రస్తులు రోడ్ పైన పేర్చుకొని వ్యాపారం చేయడం వలన ప్రతిరోజు ట్రాఫిక్ జామ్ అలాగే యక్సిడెంట్స్ అవడం జరుగుతుంది ఇటీవల డిసెంబర్ 16న మంగళవారం స్థానిక శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి స్వయంగా వారు చూసి షాప్ షాప్ కి వెళ్లి వెనక్కి జరుపమని చెప్పడం జరిగింది.సోమవారం బొమ్మూరు సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, పంచాయతీ కార్యదర్శి కాశీ విశ్వనాథ్ సహకారంతో మత్సేటిప్రసాద్ మండల టిడిపి అధ్యక్షులు కూటమి నాయకులతో షాపుల వద్దకు వెళ్లి వెనక్కి జరుపమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బీమరశెట్టి రమేష్, క్లస్టర్ కామిని భాస్కర్, పలివెల సత్యనారాయణ, పిల్లా తనూజా, పితాని రాజు, కోటిపల్లి అమ్ములు, కంచర్ల లక్ష్మి,సాంబారి సతీష్, జనసైనికులు అద్దాల శ్రీనివాస్, కోట్ల దుర్గా, పల్లెద నాయుడు, సచివాలయం కార్యదర్సులు పవన్, నాయుడు, కాశీ పంచాయతీ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భరత్ కార్పొరేటర్‌గా నాపై పోటీ చేసే దమ్ముందా...?

### మాజీ ఎంపీ భరత్ విమర్శలకు కొయ్యల రమణ కౌంటర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తనపై కార్పొరేటర్‌గా పోటీ చేసి గెలిచే దమ్ము మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌కు ఉందా అని శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొయ్యల రమణ సవాల్ విసిరారు. తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విమర్శలు చేయడం అతనికి తగదని అన్నారు. తాను తప్పు చేసి ఉంటె అతను ఎంపీగా ఉన్న ఐదేళ్లలో తన కేసులు పెట్టించవచ్చు కదా అని ఆయన ప్రశ్నించారు. పేకాట, కోడి పందాలు ఆడిస్తున్నట్టు అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. స్థానిక క్వారీ సెంటర్ లోని బీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎంపీ భరత్ రామ్ తనను వైసిపిలోకి రావాలని ఆహ్వానించడం,రెండు సార్లు మిథున్ రెడ్డి దగ్గరకు తీసుకెళ్లడం నిజం కాదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. కేసులు ఏమైనా ఉన్నాయా అని కూడా ఎంక్వైరీ చేయించిన విషయం నిజం కాదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. వైసిపిలో చేరేది లేదని తనను చాలా ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. కానీ ఎన్ని ఇబ్బందు లొచ్చినా ఆదిరెడ్డి కుటుంబంతోనే ఉంటానని చెప్పానని అందుకే కక్షగట్టి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. క్వారీ ఏరియాలోని ఉన్న బూత్ లలో ఒక్కచోట కూడా భరత్ కి మెజార్టీ రాలేదన్నారు. సరిగ్గా మంత్రి లోకేష్ వచ్చేముందు తనను టార్గెట్ చేసి, బద్నాం చేయడం దారుణమన్నారు. మంత్రి నారా లోకేష్ వచ్చినపుడు 5వార్డుల నుంచి జనం పెద్ద సంఖ్యలో వచ్చారని ఆయన గుర్తుచేసారు. జనం తమ వెంట ఉన్నారని ఆయన అన్నారు. భరత్ చేసిన అభివృద్ధి ఏమిటని ఆయన ప్రశ్నించారు. క్వారీ ఏరియాలో ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు వచ్చాక అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఆయన అన్నారు. వ్యక్తిగతంగా విమర్శించాలంటే తాను కూడా చాలా విషయాలు ప్రస్తావించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. మాట్లాడితే ఈవీఎం ఎమ్మెల్యే అంటున్నారని, మరి గతంలో అతను, వారి పార్టీ 11 మంది ఎమ్మెల్యేలు ఎలా గెలిచారని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో వైకాపాకు 151 సీట్లు వచ్చాయంటే ఈవీఎం ల మీదే నెగ్గారు కదా అని కొయ్యల రమణ ప్రశ్నించారు. అతను మాజీ, తాను మాజీయే కనుక తమ 45వ డివిజన్‌లో పోటీచేద్దామని, ఎవరు గెలుస్తారో చూద్దాం అని ఆయన అన్నారు. ఆర్యాపురం బ్యాంకు డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో భరత్ చేసినదేమిటో అందరికీ తెల్సిందేనని అన్నారు. కూటమి హయాంలో చేస్తున్న అభివృద్ధిని చూడలేక ఎమ్మెల్యే వాసు మీద ఆయన అనుచరులమీద ఆరోపణలు చేయడం దారుణమన్నారు. క్వారీ ఏరియా వాళ్లకు ఆవలో ఇచ్చిన పట్టాలు ఎందుకు పనికిరావని, కొత్తగ ఇళ్ల స్థలాల కోసం అప్లికేషన్ పెట్టుకోవడానికి వీలులేకుండా ఉందని ఆమె పేర్కొన్నారు. బేసరి చిన్ని మాట్లాడుతూ వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి విమర్శలు చేస్తే, తాము కూడా చాలా విషయాలు చెప్పగలమని అన్నారు. వారు రు చేసిన తప్పులేమిటో ముందుగా తెలుసుకోవాలన్నారు. తప్పులన్నీ వారివైపు పెట్టుకుని, తమ ఎమ్మెల్యే వాసు మీద, ఆయన అనుచరుల మీద విమర్శలు చేయడం తగదన్నారు. మీడియా సమావేశంలో స్థానిక టీడీపీ నాయకులు కేబుల్ మురళి, సందక లక్ష్మణరావు, కానేటి ప్రభుదాస్, బూరా కల్పన, పలివెల నవీన్ బాబు, బంగారు తాతారావు, ప్రభాకర్, ఏసురత్నం, పెద్దిబాబు, దేవాన రాజా, టైలర్ రాజు, బాలు, విజ్జన సుధాకర్, పల్లా ప్రకాష్, ఫొటో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సినీనటి పాయల్ రాజపుత్‌చే లాట్ మొబైల్స్ స్టోర్ ప్రారంభం

### రాజమండ్రి వాసులకు ఆఫర్స్‌తో సంబరాలే సంబరాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ స్మార్ట్ మొబైల్స్ రిటైల్ చైన్ లాట్ మొబైల్స్ సోమవారం సాయంత్రం ప్రముఖ సినీనటి పాయల్ రాజపుత్ చే మన రాజమండ్రి స్థానిక ఇన్నీస్ పేట నందు లాట్ మొబైల్స్ స్టోర్ లో స్మార్ట్ ఎలక్ట్రానిక్స్ ను స్మార్ట్ ట్రోనిక్స్ పేరుతో ఘనంగా ప్రారంభించారు. మొబైల్స్ స్టోర్‌ను ప్రారంభోత్సవ సందర్భంగా ప్రముఖ సినీనటి పాయల్ రాజపుత్ మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో పదమూడు ఏళ్లుగా తమ కస్టమర్స్‌కి ఎంతో నమ్మకం కోసం సేవలు అందిస్తున్న లాట్ మొబైల్స్ సంస్థ విస్తృత శ్రేణి ఎలక్ట్రానిక్ పరికరాలను కూడా నేరుగా తుది వినియోగదారులకు విక్రయించడం అభినందనీయం. ఇక రాజమండ్రి వాసులకు సంబరాలే సంబరాలు. సంస్థ డైరెక్టర్ ఏం.అఖిల్ మీడియాతో మాట్లాడుతూ ప్రారంభోత్సవ సందర్భంగా రాజముండ్రి కస్టమర్స్ కోసమే స్పెషల్ ఆఫర్స్ రూపొందించామని చెప్పారు. లాట్ మొబైల్స్ సంస్థ మరో డైరెక్టర్ ఏం.సుప్రజ మీడియాతో మాట్లాడుతూ మన రాజముండ్రి లాట్ మొబైల్స్ స్టోర్ లో 365 రోజులు ప్రత్యేకమైన ఆఫర్స్ ఉండేలా బాధ్యత తీసుకుంటాం అని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో లాట్ మొబైల్స్ స్టోర్ యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు



**ధవలేశ్వరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివారం ఉదయం ధవలేశ్వరం స్థానిక స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సి.ఎం వై.యస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ హాజరయ్యారు. ముందుగా కేకు కట్ చేసి వృద్ధులకు దివ్యాంగులకు, నిరాశ్రయు లకు భోజనాలు సమర్పణ చేశారు. తదుపరి భువనేశ్వరి వీరవేణీలకు వీల్ చైర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం నడిచిందని రారన్నది జగనన్న స్వర్ణ యుగమని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల సెల్ అధ్యక్షుడు పోసికుమార్ మాట్లాడుతూ జగనన్న జన్మదిన వేడుకలు స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరగటం ఎంతో సంతోషంగా ఉందని. భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలు దివ్యాంగులు జగనన్న 2.0 ప్రభుత్వాన్ని ఆస్వాదిస్తారని, పేదల కళ్ళల్లో ఆనందం చూడడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయంమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు చెల్లుబోయిన నరేన్,బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొల్లంగి సత్యగిరి, పసుపులేటి దేవి,భాను, దేవులపల్లి సరిత రాణి, అంగడి సత్యప్రియ, ముత్యాల జాన్,కెవిఆర్ సాగర్,బాబ్జి కొవ్వూరు, ఆదిరెడ్డి గోటంరాజు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం కలిగి ఉండాలి

### మైనార్టీ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు
### ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ సోము, ఎమ్మెల్యే ఆదిరెడ్డి, రుడా చైర్మన్ బొడ్డు హాజరు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం కలిగి ఉండాలి అని జిల్లా ఇంచార్జి కలెక్టర్ వై.మేఘా స్వరూప్ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆర్ట్స్ కళాశాల సమీపంలోని ప్రైవేటు సమావేశ మందిరంలో సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా హాజరైన ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, క్రైస్తవ సోదర, సోదరీమణులు, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలందరికీ ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై.మేఘా స్వరూప్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, క్షమ, త్యాగం వంటి మానవీయ విలువలను గుర్తు చేస్తుందని ఆమె అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సామాజిక సమైక్యతకు, నైతిక విలువలకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విభిన్న మతాలు, సంస్కృతులు కలసి వికసిస్తున్న మన దేశంలో ఇటువంటి పండుగలు సామరస్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. సభాధ్యక్షులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలు, వర్గాలకు సమాన గౌరవంతో పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. భద్రత, భరోసా, స్వేచ్ఛతో క్రిస్మస్ వేడుకలు జరుగుతున్నాయని, ఊహాజనిత మాటలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆయన బోధనలు భారతీయుల హృదయాలను ఆకట్టుకున్నాయని తెలిపారు. క్రైస్తవ మతంలోని ఔన్నత్యాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలన్నారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ క్రీస్తు బోధనల ద్వారా కరుణ, దాతృత్వం, ఇతరుల పట్ల ప్రేమ భావం నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ కె.ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ దేవుడు తన కుమారుడిని ఈ లోకానికి పంపి మానవాళికి ప్రేమ, శాంతి మార్గం చూపారని పేర్కొన్నారు. క్రైస్తవులకు, సంస్థలకు ప్రభుత్వ సహకారం కొనసాగాలని కోరారు. ఈ సందర్భంగా మత పెద్దలు, ఫాస్టర్లు జిల్లా ప్రజల శాంతి, సమైక్యత, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ఆత్మీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీస్ సంక్షేమ శాఖాధికారి మెల్లిమి సునీల్ కుమార్, డా. కె.సుధీర్ కుమార్, జుహానీ హాలోనెస్, రాజమండ్రి పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పి. టాటి విక్టర్, డా. కె.మోసెస్ బాబు, రెవ్. టి.కుమార్, బిషప్ బత్తిన రాజు, కాశీ నవీన్ కుమార్, ఉప్పులూరి జానకి రామయ్య, గాలి సుబ్బరాజు, కె.మోజెస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్ జన్మదినం సందర్బంగా

## మహిళలకు ముగ్గుల పోటీలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక మంగళ వారపు పేట 28వవార్డ్‌లో జగన్మోహన్ రెడ్డి అభిమాని,శ్రీ శయనకుల పట్టణ అధ్యక్షులు వంగల మహాలక్ష్మి ఆధ్వర్యంలో వార్డ్ లో ఉన్న మహిళలకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ముగ్గులు పోటీలు నిర్వహించి మొదటి బహుమతిగా డ్రెస్సింగ్ టేబుల్, రెండవ బహుమతిగా గ్రయిండర్, మూడవ బహుమతిగా కుక్కర్ మరియు కన్సొలేషన్ బహుమతులుగా స్టీలు బిందెలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మార్గాని భరత్, వార్డ్ ఇంచార్జి బిల్డర్ చిన్నా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భువన వెంకన్న,దుర్గాప్రసాద్, సెగల ప్రసాద్, దుర్గబాబు, భాను, నాగు, వంశీ, చిన్న,కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వంగల మహాలక్ష్మి మాట్లాడుతూ తాను ఏ పార్టీకి సంభంధించిన వాడిని కాదని జగన్మోహన్ రెడ్డి అభిమానిగా ఆయనపై ఉన్న అభిమానంతోనే వార్డ్ లో ఉన్న మహిళలకు ముగ్గుల పాటీలు, కేక్ కటింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో వార్డ్ కార్పొరేటర్ గా వైస్సార్సీపీ ఎవరిని నిర్వహిస్తే వారిని గెలిపించుకుంటామన్నారు. ముగ్గుల పోటీల విజేతలకు, పాల్గొన్నవారికి ఆకర్షనీయమైన బహుమతులు అందచేయడం జరుగుతుందన్నారు.

రామానుజన్ ఆదర్శంతో

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం
రామానుజన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులు
మేథ్స్‌లో ప్రతిభా వంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేత



**ధవళేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సంఖ్యలోని అందాన్ని గుర్తించిన రామానుజన్ జయంతిని పురస్కరించు కొని మంగళవారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాల ధవళేశ్వరంలో "జాతీయ గణిత దినోత్సవాన్ని" కళాశాల ఇన్ ఛార్జీ ప్రిన్సిపాల్ ఏ.వెంకట రమణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులు, విద్యార్థులు రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మేథ్స్ అధ్యాపకుడు వి.ఎస్.శేఖర్ బాబు మాట్లాడుతూ గణిత శాస్త్రాన్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన మహా మేధావి రామానుజన్ అని కొనియాడారు. 2012 ఫిబ్రవరి 26న మద్రాస్ విశ్వ విద్యాలయంలో జరిగిన 125వ జయంతి వేడుకల లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టిన రోజును"జాతీయ గణిత దినోత్సవం"గా ప్రకటించారని అప్పటి నుండి గణిత దినోత్సం జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో చేస్తున్న పరిశోధనలకు గణితమే ప్రతినిత్యం వహిస్తుందని మరియు గణితం కృత్రిమ మేధ ( ఆర్టి ఫిషల్ ఇంటిలిజెన్స్),బిగ్ డేటా, మిషన్ లెర్నింగి, సైబర్ భద్రత,కిప్టోగ్రఫీ వంటి కొత్త పరిశోధనలకు, సమస్యల పరిష్కారానికి గణితమే ప్రధానం అని తెలిపారు. ఇన్ ఛార్జీ ప్రిన్సిపాల్ ఏ. వెంకట రమణ మాట్లాడుతూ రామానుజన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు అందరూ ఇష్టంతో చదవాలని, దైనందిన జీవితం అంతా లెక్కలతోనే ముడిపడిఉందని తెలిపారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలసి మేథ్స్ సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. మేథ్స్‌లో ప్రతిభా వంతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె.ఉమా శంకర్, సి.శాంతిసుధ, డి.భాస్కర రావు,పి ఏసు రత్నం, వై.రాజేష్, పి.రామాంజనేయరావు, జె.గంగాధర్, పి.సూర్య, ఎన్.కళ్యాణిదేవి, ఏ.జ్యోతి, ఆఫీసు సిబ్బంది మేఘన, రమేష్, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి నెల పౌరహక్కుల దినాన్ని జరిపించాలి

ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్‌కు వినతిపత్రాన్ని
అందించిన దళిత సంఘాల నాయకులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి సామ్యూల్ జవహర్ ను దళిత గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి దుస్సాలువాతో సత్కరించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మెస్ చార్జీలు శాశ్వత భవనాలు, శాశ్వత సిబ్బందిని ఏర్పాటు చేసి మెరుగైన మౌలిక వసతులను కల్పించాలని, అలాగే ప్రతి నెల పౌరహక్కుల దినోత్సవం తప్పనిసరిగా జరిపించాలని కోరుతూ వారొక వినతి పత్రం అందచేశారు. తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన కాశీ నవీన్ కుమార్‌ని ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ జవహర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సంక్షేమ సంఘాల నాయకులు కోరుకొండ చిరంజీవి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, దారా ఏసురత్నం, పసలపూడి బోస్, ఆకుమర్తి చిన్న, కవులూరి వెంకటరావు, మల్లారపు సత్యానందం, కొమ్ము సత్తిబాబు, పసలపూడి శ్రీను, బేరి హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సినీ వాయిస్ CINEMA



# ఒకే రోజు విడుదలకానున్న 8 సినిమాలు..

## ఈ ఏడాది చివరి చిత్రాలు ఇవే..

2025 మరికొద్ది రోజుల్లో మిగిసిపోనుంది. కొత్త ఏడాదికి స్వాగతం పలకడానికి ప్రపంచం మొత్తం సిద్ధంగా ఉంది. కాగా ఈ ఏడాది సినిమా ఇండస్ట్రీలో ఎన్నోరకాల విషయాలు జరిగాయి. కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. మరికొన్ని సినిమాలు డిజాస్టర్స్ అయ్యాయి. మరి కొద్దీ రోజుల్లో 2025కు గుడ్ బై చెప్పనున్నాం.. ఈ ఏడాది చాలా చిత్ర విచిత్రాలు జరిగాయి. చిన్న సినిమాలు సంచలన విజయాలను అందుకున్నాయి. అలాగే ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన సినిమాలు భారీ కలెక్షన్స్‌తో బ్లాక్ బస్టర్స్‌గా నిలిచాయి. అదేవిధంగా భారీ అంచనాల మధ్య విడుదలైన సినిమాలు మాత్రం దారుణంగా నిరాశపరిచాయి. అలాగే కొన్ని సినిమాలు కాంట్రవర్సీల్లోనూ ఇరుక్కున్నాయి. ఇదిలా ఉంటే ఈ ఏడాది చివరిలో కొన్ని సినిమాలు ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి రెడీ అవుతున్నాయి. ఇప్పటికే అఖండ 2 విడుదలై భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ఈ బ్లాక్ బస్టర్ మూవీ డిసెంబర్ 12న విడుదలైంది. ఇక ఇప్పుడు ఈ ఏడాది చివరిలో రిలీజ్ కానున్న సినిమాలు ఏంటో చూద్దాం.! ఈ ఏడాది చివరి సినిమాల్లో ముందుగా చెప్పుకోవాల్సింది ఛాంపియన్ సినిమా గురించే.. శ్రీకాంత్ తనయుడు రోషన్ నటిస్తున్న ఈ సినిమా పై మంచి అంచనాలు నెలకొన్నాయి డిసెంబర్ 25న ఈ సినిమా క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ సినిమా పై మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాతో రోషన్ హిట్ అందుకోవడం ఖాయం అంటూ ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తుంది. అలాగే ఈ సినిమాతో పాటు ఆది సాయి కుమార్ నటిస్తున్న శంబాలా సినిమా కూడా రానుంది. హారర్.. సస్పెన్స్ కాన్సెప్ట్‌తో శంబాల సినిమాను తెరకెక్కించారు. ఈ మూవీ కూడా డిసెంబరు 25న ప్రేక్షకులను పలకరించనుంది. ఈ సినిమా పై ఆది సాయి కుమార్ మంచి హోప్స్ పెట్టుకున్నాడు. ఇప్పటివరకు విడుదలైన పోస్టర్స్, టీజర్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా హారర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈషా అనే సినిమా కూడా రానుంది. ఈ సినిమా కూడా క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న విడుదలకానుంది. వీటితో పాటు దండోరా, పతంగ్, బ్యాడ్ గర్ల్స్, మోహన్ లాల్ నటిస్తున్న వ ృషభ, కిచ్చా సుదీప్ మార్క్ సినిమాలు థియేటర్స్ లో సందడి చేయనున్నాయి. ఈసినిమాలతో ఈ ఏడాది పూర్తి కానుంది. మరి ఈ సినిమాల్లో ఎన్ని సినిమాలు విజయాన్ని సాదిస్తాయో చూడాలి.



# అప్పుడు బాడీ షేమింగ్!

## ఇప్పుడు డేట్స్ కోసం వెయిటింగ్! ఎవరా స్టార్ హీరోయిన్

సినిమా ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలుగుతున్న ఆ నటుల వెనుక ఎన్నో కష్టాలు, అవమానాలు దాగి ఉంటాయి. నేడు గ్లామర్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న ఒక స్టార్ హీరోయిన్ కూడా తన కెరీర్ ఆరంభంలో తీవ్రమైన బాడీ షేమింగ్‌ను ఎదుర్కొంది. తన రూపం గురించి.. సినిమా ఇండస్ట్రీలో ఒక వెలుగు వెలుగుతున్న ఆ నటుల వెనుక ఎన్నో కష్టాలు, అవమానాలు దాగి ఉంటాయి. నేడు గ్లామర్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న ఒక స్టార్ హీరోయిన్ కూడా తన కెరీర్ ఆరంభంలో తీవ్రమైన బాడీ షేమింగ్‌ను ఎదుర్కొంది. తన రూపం గురించి, తన శారీరక ఆకృతి గురించి దర్శకులు చేసిన వ్యాఖ్యలు ఆమెను ఎంతో బాధించాయి. ఒకప్పుడు టాలీవుడ్‌లో వరుసగా కమర్షియల్ సినిమాలు చేసిన ఈ భామ, ఇప్పుడు బాలీవుడ్ లో లేడీ ఓరియెంటెడ్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇంతకీ ఎవరా హీరోయిన్. తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ పంజాబీ ముద్దుగుమ్మ మరెవరో కాదు.. తాప్సీ పన్ను. కెరీర్ మొదట్లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో తాప్సీ మనసు విప్పి మాట్లాడింది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ అంటే ఒక మూస పద్ధతిలో ఉండాలనే నిబంధనలు ఉంటాయని ఆమె అభిప్రాయపడింది. ముఖ్యంగా తన కురుల గురించి దర్శకులు చేసిన కామెంట్స్ తనను షాక్ కు గురి చేశాయని వెల్లడించింది. "నాకు సహజంగానే ఉంగరాల జుట్టు ఉంటుంది. కానీ షూటింగ్ సెట్ లో దర్శకులు, ప్రొడ్యూసర్లు దీనిని అస్సలు ఇష్టపడేవారు కాదు. నా జుట్టు సరిగా లేదని, అది గజిబిజిగా కనిపిస్తుందని మొహం మీదే అనేవారు" అంటూ ఆనాటి చేదు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంది. జుట్టు మాత్రమే కాదు, తన శరీర ఆక ృతి గురించి కూడా వివక్ష ఎదురైందని తాప్సీ ఆవేదన వ్యక్తం చేసింది. హీరోయిన్లు అంటే ఒకే రకమైన బాడీ షేప్ కలిగి ఉండాలని, లేకపోతే అవకాశాలు ఇవ్వడం కష్టమని పరోక్షంగా చెప్పేవారని పేర్కొంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం చేస్తూ, నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను ఇవ్వడానికి వెనకాడేవారని చెప్పింది. "ఆ సమయంలో నేను చాలా ఆత్మరక్షణలో పడిపోయాను. నాలో ఏదో లోపం ఉందేమో అని భయం కలిగేది. కానీ కాలక్రమేణా నా సహజత్వాన్ని నేను ప్రేమించడం మొదలుపెట్టాను. నా ఉంగరాల జుట్టును స్ట్రెయిట్ చేయించుకోవాల్సిన అవసరం లేదని నిర్ణయించుకున్నాను" అని ధైర్యంగా చెప్పింది. ప్రస్తుతం తాప్సీ కేవలం నటిగానే కాకుండా ఒక పవర్‌ఫుల్ పర్సనాలిటీగా ఎదిగింది. తనను అవమానించిన వారే ఇప్పుడు ఆమె డేట్స్ కోసం క్యూ కడుతున్నారు. బాడీ షేమింగ్ అనేది ఒక మనిషి ఆత్మవిశ్వాసాన్ని ఎలా దెబ్బతీస్తుందో తాప్సీ మాటలు వింటే అర్థమవుతుంది. ప్రతిభ ఉన్నప్పుడు రూపం గురించి చింతించాల్సిన పనిలేదని ఆమె నిరూపించింది. నేడు ఎంతో మంది యువతులకు స్ఫూర్తిగా నిలుస్తూ, తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి వచ్చి, అవమానాలను ఎదుర్కొని నిలబడిన తాప్సీ ప్రయాణం నిజంగా అభినందనీయం.

క్రీడా వాయిస్

# రిషబ్ పంత్ కెప్టెన్సీలో కోహ్లీ, రోహిత్..

## చరిత్రలో ఎన్నడూ చూడని వింత మ్యాచ్‌ల కోసం గెట్ రెడీ

బీసీసీఐ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఈ నెల 24 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఈసారి ఈ టోర్నీపై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. దానికి కారణం టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు చాలా ఏళ్ల తర్వాత ఈ టోర్నీలో బరిలోకి దిగుతుండటమే. బీసీసీఐ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ ఈ నెల 24 నుంచి ప్రారంభం కానుంది. అయితే ఈసారి ఈ టోర్నీపై దేశవ్యాప్తంగా భారీ హైప్ నెలకొంది. దానికి కారణం టీమిండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు చాలా ఏళ్ల తర్వాత ఈ టోర్నీలో బరిలోకి దిగుతుండటమే. రోహిత్ దాదాపు 7 ఏళ్ల తర్వాత, విరాట్ కోహ్లీ ఏకంగా 15 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత దేశవాళీ వన్డేల్లో మెరవబోతున్నారు. మరి ఇంతకాలం తర్వాత ఆడుతున్న ఈ ఇద్దరు స్టార్ల పాత రికార్డులు ఎలా ఉన్నాయి? విజయ్ హజారే ట్రోఫీలో వీరిద్దరిలో ఎవరిది పైచేయి? అన్న ఆసక్తికర వివరాలు ఇప్పుడు చూద్దాం.ముందుగా టీమిండియా మాజీ కెప్టెన్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ రికార్డులు పరిశీలిస్తే.. విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీకి అద్భుతమైన ట్రాక్ రికార్డ్ ఉంది. అతను ఇప్పటివరకు ఈ టోర్నీలో కేవలం 13 మ్యాచ్‌లే ఆడినప్పటికీ, ఏకంగా 819 పరుగులు సాధించాడు. కోహ్లీ సగటు 68.25గా ఉండటం విశేషం. ఇందులో 4 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు



ఉన్నాయి. స్ట్రైక్ రేట్ కూడా 106.08గా ఉంది. కోహ్లీ చివరిసారిగా 2009-10 సీజన్‌లో ఈ టోర్నీ ఆడాడు. అప్పట్లో ఆడిన 5 ఇన్నింగ్స్‌ల్లో 229 పరుగులు చేశాడు. ఇప్పుడు 15 ఏళ్ల తర్వాత మళ్ళీ ఢిల్లీ తరపున బరిలోకి దిగుతున్నాడు. మరోవైపు టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రికార్డుల విషయానికి వస్తే.. విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడాడు. ఆ 18 మ్యాచ్‌ల్లోని 17 ఇన్నింగ్స్‌ల్లో కలిపి 581 పరుగులు చేశాడు. రోహిత్ సగటు 38.7గా ఉంది. ఇందులో ఒక సెంచరీతో పాటు మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ చివరిసారిగా 2018లో ముంబై తరపున ఈ టోర్నీలో కనిపించాడు. మళ్ళీ ఏడేళ్ల తర్వాత ముంబై జెర్సీలో దేశవాళీ మ్యాచ్ ఆడబోతున్నాడు. విరాట్ కోహ్లీతో పోలిస్తే విజయ్ హజారే ట్రోఫీలో రోహిత్ గణాంకాలు కాస్త తక్కువగానే ఉన్నాయి. అయితే ఈసారి ఈ ఇద్దరు దిగ్గజాలు ఇతరుల కెప్టెన్సీలో ఆడబోతుండటం మరో విశేషం. ఢిల్లీ జట్టులో విరాట్ కోహ్లీ.. రిషబ్ పంత్ కెప్టెన్సీలో ఆడనున్నాడు. అలాగే ముంబై జట్టులో రోహిత్ శర్మ.. శార్దూల్ ఠాకూర్ నాయకత్వంలో బరిలోకి దిగనున్నాడు. అయితే వీరిద్దరూ టోర్నీ మొత్తం అందుబాటులో ఉండరు. రోహిత్ శర్మ కేవలం రెండు మ్యాచ్‌లకు మాత్రమే ఎంపికవ్వగా, విరాట్ కోహ్లీ కూడా మూడు మ్యాచ్‌లకు మించి ఆడే అవకాశం లేదని సమాచారం. ఢిల్లీ తన తొలి మ్యాచ్‌ను ఆంధ్రప్రదేశ్ జట్టుతో ఆడనుండగా, ముంబై జట్టు సిక్కింతో తలపడనుంది. ఈ దిగ్గజాల రాకతో విజయ్ హజారే ట్రోఫీకి ఐపీఎల్ స్థాయి క్రేజ్ రావడం ఖాయం.



# గిల్ కెరీర్‌కు బీసీసీఐ చెక్..

## వైస్ కెప్టెన్ అని కూడా చూడకుండా వరల్డ్ కప్ నుంచి గెంటివేత.. అసలు ఏం జరిగింది?

టీమిండియా స్టార్ ఓపెనర్, కాబోయే మూడు ఫార్మాట్ల కెప్టెన్‌గా భావించిన శుభ్‌మన్ గిల్?కు బీసీసీఐ ఊహించని షాక్ ఇచ్చింది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. వైస్ కెప్టెన్ హోదాలో ఉన్న ఆటగాడిని ఏకంగా జట్టు నుంచే తప్పించడం క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. టీమిండియా స్టార్ ఓపెనర్, కాబోయే మూడు ఫార్మాట్ల కెప్టెన్‌గా భావించిన శుభ్‌మన్ గిల్‌కు బీసీసీఐ ఊహించని షాక్ ఇచ్చింది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం ప్రకటించిన 15 మంది సభ్యుల భారత జట్టులో గిల్‌కు చోటు దక్కలేదు. వైస్ కెప్టెన్ హోదాలో ఉన్న ఆటగాడిని ఏకంగా జట్టు నుంచే తప్పించడం క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది. గిల్ స్థానంలో సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా, ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా సెలక్టర్లు ఎంపిక చేశారు. బీసీసీఐ, సెలక్టర్ల మధ్య జరిగిన అంతర్గత గందరగోళమే గిల్ ఉద్వాసనకు ప్రధాన కారణమని తెలుస్తోంది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందే గిల్‌ను టీ20ల్లో కీలక ఆటగాడిగా, భవిష్యత్తు నాయకుడిగా మార్చాలని ఒక ప్రణాళిక రచించారు. విరాట్ కోహ్లీ గతంలో పోషించిన యాంకర్ పాత్రను (ఒకవైపు వికెట్ పడకుండా కాపాడుతూ ఇతరులకు అటాక్ చేసే అవకాశం ఇవ్వడం) గిల్‌కు అప్పగించాలని భావించారు. ఈ క్రమంలోనే గిల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు ఖాయమని భరోసా ఇచ్చారు. కానీ మారిన టీ20 ఫార్మాట్ వేగం ముందు గిల్ నెమ్మదైన ఆటతీరు టీమ్ మేనేజ్‌మెంట్‌ను అసంత ృప్తికి గురిచేసింది. గిల్ తన చివరి 15 టీ20 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 291 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. ఒకవైపు పవర్ ప్లేలో భారీ స్కోరు సాధించాలనే ఒత్తిడి, మరోవైపు ఇన్నింగ్స్‌ను నిలబెట్టాలనే బాధ్యత.. ఈ రెండింటి మధ్య గిల్ నలిగిపోయాడు. స్ట్రైక్ రేట్ పడిపోవడంతో పాటు నిలకడగా పరుగులు రాకపోవడంతో సెలక్టర్లు కఠిన నిర?యం తీసుకోక తప్పలేదు. అదే సమయంలో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో సెంచరీతో అదరగొట్టిన ఇషాన్ కిషన్, నిలకడగా రాణిస్తున్న సంజూ శాంసన్ వైపు మొగ్గు చూపారు. ఈ మొత్తం ఎంపిక ప్రక్రియలో కమ్యూనికేషన్ గ్యాప్ స్పష్టంగా కనిపిస్తోంది. జట్టు ప్రకటన వచ్చే వరకు కూడా తనను తొలగిస్తున్నారనే విషయం గిల్‌కు తెలియదట. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గానీ, కోచ్ గౌతమ్ గంభీర్ గానీ అతడికి ఈ విషయం ముందే చెప్పకపోవడం చర్చనీయాంశమైంది. 25 ఏళ్ల వయసులోనే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ఆశించిన ఆటగాడికి, ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచకప్ బెర్త్ మిస్ అవ్వడం అతడి కెరీర్‌కు పెద్ద ఎదురుదెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com